
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY
అన్నమయ్య
జిల్లా వార్తలు
5
బుధవారం 3 ఏప్రిల్ 2024


బహిరంగసభలో సీఎం జగన్ మాట్లాడుతుండగా ఖాళీ అయిన గ్యాలరీలు



- జనం లేక బోసిపోయిన మేమంతా సిద్ధం సభ
- రోడ్‌షో వెలవెల ● బస్సులో నుంచే అభివాదం
- విద్యుత్ తీగల తొలగింపు.. ఉక్కపోతతో ప్రజల ఉక్కిరిబిక్కిరి
- జాతీయ రహదారిలో స్తంభించిన ట్రాఫిక్... గంటల తరబడి నిరీక్షణ
- రోడ్డుకిరువైపులా ఫ్లెక్సీలు, జెండాలు ● యథేచ్ఛగా ఎన్నికల కోడ్ ఉల్లంఘన
- జిల్లా అంశాలను ప్రస్తావించని జగన్

జనమెక్కడ జగన్...!

మదనపల్లె/ములకలచెరువు, ఏప్రిల్ 2: ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన బస్సు యాత్ర ప్రజల అగచాట్లకు మేమంతా సిద్ధంగా మారింది. తొమ్మిదోరోజు మంగళవారం శ్రీసత్యసాయి జిల్లా చీకటిమానుపల్లె వద్ద రాత్రి బస చేసిన కేంద్రం నుంచి ఉదయం 10:30 గంటలకు బయలుదేరిన పాదయాత్ర ఉదయం 11 గంటలకు అన్నమయ్య జిల్లా ములకలచెరువుకు చేరుకుంది. అక్కడి నుంచి మదనపల్లె వరకూ సుమారు 50 కి.మి. పొడవునా సాగిన బస్సుయాత్రలో అటు ప్రజలకు, ఇటు ప్రయాణికులకు ఇబ్బందులు తప్ప ఎలాంటి ప్రయోజనం లేదు. అక్కడక్కడా రెండు నిమిషాలు బస్సు ఆపి దగ్గరకు వచ్చిన ప్రజలతో నాలుగు మాటలు మాట్లాడింది మినహా ఎక్కడా ఎలాంటి హామీలు ఇవ్వలేదు. సమస్యలపై ప్రస్తావనా లేదు. జాతీయ రహదారి పొడవునా సాగిన రోడ్‌షోలో ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు కదిలారు. తంబళ్లపల్లె నియోజకవర్గం పర్యటన మొత్తం సీఎం పక్కన కూర్చున్న ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి చెప్పిన చోట మాత్రమే ఆగుతూ మిగిలిన చోట్ల అంతా ముందుకు కదిలారు. ములకలచెరువు మండలంలోని పెద్దపాళెం, వేపూరికోట, బురకాయలకోటలో మాత్రమే బస్సు దిగి అక్కడ రోడ్డు పక్కన ఆగి మహిళలతో రెండు నిమిషాలు మాట్లాడి, వారిచ్చిన వినతిపత్రాలు స్వీకరించారు. అనంతరం బి.కొత్తకోట మండలం తుమ్మనగుట్ట, గోళ్లపల్లె, కాండ్లమడుగు క్రాస్, కురబలకోట మండలం అంగళ్లు మీదుగా విశ్వం కళాశాల వద్ద ఏర్పాటు చేసిన శిబిరానికి 2:20 గంటలకు చేరుకుని భోజనం చేశారు. ఈ మధ్యలోని ములకలచెరువు, అంగళ్లులో ప్రజలతో మాట్లాడకపోవడంపై స్థానికులు, ముఖ్యంగా వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతకు ముందు అంగళ్లకు సమీపంలోని డాబా, గోల్డెన్‌వ్యాలీ, విశ్వం కళాశాల వద్ద బస్సు ఆపి కళాశాల విద్యార్థులతో రెండు నిమిషాలు ముచ్చటించారు. మిగిలిన ప్రతిచోటా ప్రజలకు అభివాదం చేస్తూ, మూగనోము పాటిస్తూ ముందుకు కదిలారు.

జనాలు లేక రోడ్ షో వెలవెల

సీఎం జగన్ రోడ్‌షో సాగిన అటు ములకలచెరువు నుంచి ఇటు మదనపల్లె వరకూ రోడ్డు వెంబడి జనాలు లేక బస్సు యాత్ర వెలవెలబోయింది. రోడ్డుపై ఉన్న గ్రామాల్లో వందమందికి మించీ ఎక్కడా కనిపించలేదు. దీంతో ఎక్కడా బస్సు ఆపకుండా, ముందుకు కదిలారు. కొన్ని గ్రామాల్లో మహిళలు ఎక్కువగా కనిపించిన చోట మాత్రమే ఆస్సు ఆపి అక్కడి నుంచే వారితో మాట్లాడారు. దీంతో జగన్‌కు ఉన్న సెక్యూరిటీ, బందోబస్తే ఎక్కువగా రోడ్డు వెంట కనిపించడం చర్చనీయాంశమైంది. కొన్నిచోట్ల రోడ్డు పక్కన నిల్చుని తమ ఇబ్బందులు, వినతులను సీఎం దృష్టికి తీసుకెళ్లాలని స్థానికులు ప్రయత్నించినా సెక్యూరిటీ, పోలీసులు అవకాశం ఇవ్వలేదు. రోప్ పార్టీ వారిని కనీసం దగ్గరికి కూడా రానీయలేదు. దీంతో వారంతా నిరుత్సాహంగా వెనుదిరిగారు.

ప్రజలకు తప్పని ఇక్కట్లు

సీఎం వస్తున్నాడంటేనే ప్రజలకు ఇక్కట్లు సర్వసాధారణంగా మారాయి. ఇందులో భాగంగా ఉదయం నుంచే ట్రాఫిక్ ఆంక్షలతో అటు


ములకలచెరువులో జాతీయ రహదారిలో బారులు తీరి నిలిచిపోయిన వాహనాలు


మదనపల్లె ఆర్టీసీ బస్టాండులో బస్సుల కోసం నిరీక్షిస్తున్న ప్రయాణికులు

ప్రజలు, ఇటు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మదనపల్లె నుంచి ములకలచెరువు వరకూ ట్రాఫిక్‌ను మళ్లించడంతో వాహనచోదకులు తీవ్ర అవస్థలు పడ్డారు. బెంగళూరు నుంచి మదనపల్లె మీదుగా కడప మార్గంలో వెళ్లే వాహనాలను, కడప నుంచి బెంగళూరు వెళ్లే వాహనాలను రూట్ మళ్లించడంతో 20 నుంచి 30 కి.మీ.అదనపు ప్రయాణం చేయాల్సి వచ్చింది. పెద్ద పెద్ద వాహనాలు రోడ్డు పక్కన ఎక్కడ పడితే అక్కడే ఆపేయడంతో ట్రాఫిక్ కష్టాలు ఎదురయ్యాయి. అలాగే సీటీఎం నుంచి అంగళ్లు మీదుగా కదిరి, అనంతపురం వెళ్లే వాహనదారులు గంటల తరబడి నిలిచిపోయారు. కదిరి, అనంతపురం వెళ్లే వాహనాలను బి.కొత్తకోట మీదుగా మళ్లించారు. ఈ క్రమంలో ములకలచెరువు నుంచి సీఎం కాన్వాయ్ వస్తుండటంతో కాండ్లమడుగు క్రాస్ వద్ద, మదనపల్లె నుంచి అంగళ్లు వైపు వచ్చే వాహనాలను సీటీఎం క్రాస్‌లో ఆపేయడంతో ప్రయాణికులు నరకం అనుభవించారు. ఒకానొక దశలో కర్ణాటక ఆర్టీసీ బస్సు ప్రయాణికులు ఆందోళనకు దిగాల్సి వచ్చింది. చివరకు పోలీసుల జోక్యంతో వివాదం సద్దుమణిగింది. అటు సిద్ధం సభకు వచ్చే బస్సులు, ఇటు ప్రయాణికుల బస్సులు, ఇతర వాహనాలతో ఉక్కిరిబిక్కిరి అయ్యారు.

విద్యుత్తు సరఫరా ఆపేసి..నిరసనలు నొక్కేసి..

అసలే ఎండలు.. ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతుంటే సీఎం రోడ్‌షో నేపథ్యంలో విద్యుత్తు సరఫరా నిలిపేయడంతో ఆ రూట్‌లోని గ్రామీణ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ములకలచెరువులో కొన్ని చోట్ల తొలగించి మరి కొన్ని చోట్ల విద్యుత్ తీగల ఎత్తు పెంచారు. దీంతో ములకలచెరువులో విద్యుత్ సరఫరా నిలిపివేశారు. ఉదయం 7.30 గంటల నుంచి 12.30 గంటల వరకు ములకలచెరువులో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మండే ఎండలు, ఉక్కపోతతో జనం అల్లాడిపోయారు. విద్యుత్ సరఫరా లేక దుకాణదారులు అవస్థలు పడ్డారు. యాత్రలో బస్సుపైకి గానీ కిందకు గానీ సీఎం దిగలేదని, దీని కోసం విద్యుత్ తీగలు తొలగించి విద్యుత్ సరఫరా నిలిపివేయడంపై స్థానికులు అసహనం వ్యక్తం చేశారు. సీఎం కాన్వాయ్‌కు ముందుగా సెక్యూరిటీ, పోలీసులు అర కి.మి.మేర నిఘా పెట్టారు. ఎవరైనా నిరసన తెలపాలన్నా, సమస్యలను సీఎంకు చెప్పాలన్నా..వారిని అక్కడికక్కడే అడ్డుకున్నారు. అక్కడి నుంచి వారిని తరిమేసి, రోప్ పార్టీతో దరిదాపులకు కూడా రాకుండా చేయడంపై స్థానికులు, ముఖ్యంగా వైసీపీ శ్రేణులు అసహనం వ్యక్తం చేశారు.

యథేచ్ఛగా కోడ్ ఉల్లంఘన

సీఎం జగన్ మేమంతా సిద్ధం బస్సు యాత్ర సందర్భంగా ఎన్నికల కోడ్ ఉల్లంఘన యథేచ్ఛగా జరిగింది. బస్సు యాత్ర సాగే మార్గంలో రోడ్డుకిరువైపులా విద్యుత్ స్తంభలుఉ, ఇళ్ల ముందు, దుకాణాల మీద ఫ్లెక్సీలు, జెండాలు కట్టారు. దుకాణదారులు, ఇళ్ల యజమానుల ప్రమేయం లేకుండా ఇష్టారాజ్యంగా జెండాలు కట్టారు. అలాగే పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న విద్యుత్ ఉప కార్యనిర్వహణ ఇంజనీరు వారి కార్యాలయం ముందు, ఇండియన్ బ్యాంకు మీద మేమంతా సిద్ధం జెండాలు కట్టారు. ఇదంతా కోడ్ ఉల్లంఘన కిందకు వస్తుందని పలువురు చెబుతున్నారు.

ఆరేళ్ల మూడు నెలలకు తంబళ్లపల్లెకు జగన్

సీఎం జగన్ తంబళ్లపల్లె నియోజకవర్గ గడ్డపై ఆరేళ్ల మూడు నెలలకు అడుగుపెట్టారు. 2017 డిసెంబరు 29, 30, 2018 జనవరి 1వ తేదీల్లో జగన్ ప్రతిపక్ష నేతగా తంబళ్లపల్లె నియోజకవర్గంలో ప్రజా సంకల్పయాత్ర పేరుతో పాదయాత్ర చేశారు. మళ్లీ ఇప్పుడు ఆరేళ్ల మూడు నెలలకు జగన్ ముఖ్యమంత్రి హోదాలో మంగళవారం తంబళ్లపల్లె నియోజకవర్గానికి వచ్చారు. ముఖ్యమంత్రి హోదాలో అదీ ఎన్నికల సమయంలో తొలిసారి ఇక్కడికి వచ్చారు.

సీఎం జగన్ మాట్లాడుతుండగానే బయటకు

జిల్లాలో ఎన్నికల ప్రచారంలో భాగంగా మొదట మదనపల్లె జరుగుతున్న మేమంతా సిద్ధం సమావేశానికి లక్ష మందిని సమకూర్చాలని అధికార పార్టీ నేతలు సంకల్పించారు. ఇందులో భాగంగా ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచే కాకుండా కడప, ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి బస్సుల్లో ప్రజలను ఇక్కడికి తరలించారు. ఇందుకోసం నాలుగు జిల్లాల నుంచి ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేయడమే కాదు..నేతలంతా సమావేశానికి మూడు రోజులకు ముందు నుంచే ఏర్పాట్లు మొదలు పెట్టారు. ఇందుకోసం మున్సిపాలిటీలోని ఒక్కో వార్డుకు, ఒక్కో పంచాయతీకి జన సమీకరణకు రూ.లక్ష చొప్పున ఆ పార్టీ ద్వితీయ శ్రేణి నాయకులకు అందజేశారు. కానీ వీరి అంచనాలను తలకిందులు చేస్తూ జనం రాకపోవడం విశేషం. సీఎం జగన్ ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం కాకుండా గంట ఆలస్యంగా 5:15 గంటలకు చేరుకోగా, 6:15 గంటలకు సమావేశాన్ని ముగించారు. లక్ష మంది సామర్థ్యంతో వేదిక మైదానం ఏర్పాటు చేయగా, సగం వరకూ ఖాళీగానే కనిపించింది. ఇదిలా వుండగా సీఎం జగన్ ఓ పక్క మాట్లాడుతుండగానే, మరోపక్క అప్పటికే గ్యాలరీలోని ప్రజలు ఒక్కొక్కరుగా బయటకు వెళ్లిపోయారు. ఎండకు తట్టుకోలేక అప్పటికే ముందుగా వచ్చిన ప్రజలంతా వేదికకు ముందు పార్కు చేసిన బస్సుల వద్దకు చేరిపోయారు. బస్సులో ఇక్కడికి పిలుచుకుని వచ్చిన వారు కూడా పెద్దగా పట్టించుకోకపోవడంతో తాము వచ్చినాము అన్నట్లు..బస్సులు దిగకుండానే, వేదిక ముఖం చూడకుండానే చాలామంది ఇంటిముఖం పట్టారు. బస్సుల్లో వచ్చిన మగవారికి బిర్యానీతో పాటు మందు పంపిణీ చేయడంతో చాలా మంది మద్యం మైకంలో ఎక్కడికక్కడ పడిపోయారు.

భారీగా డబ్బు పంపిణీ

మదనపల్లెలో జరుగుతున్న మేమంతా సిద్ధం సభకు ప్రజలను తరలించడానికి వైసీపీ నాయకులు పెద్ద ఎత్తున డబ్బులు పంపిణీ చేశారు. ఇందులో భాగంగా ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని మున్సిపాలిటీలలో ఒక్కో వార్డుకు లక్ష రూపాయలు, ఒక్కో పంచాయతీకి లక్ష రూపాయల చొప్పున ఆ పార్టీ నేతలకు అందజేశారు. ఇక పెద్ద వార్డులు, పెద్ద పెద్ద పంచాయతీలకు రూ.1.50 నుంచి 2 లక్షలు ఇచ్చినట్లు చెబుతున్నారు. వీరికి ఒకటి, రెండు ఆర్టీసీ బస్సులను కేటాయించి వీటికి పూర్తిస్థాయిలో జనాలు తరలించాలన్నది నిబంధన. ఇలా సభకు వచ్చే మహిళకు రూ.300, మధ్యాహ్నం బిరియానీ ప్యాకెట్, మగవారికి డబ్బుతో పాటు మందు అదనంగా ఇచ్చారు. సభకు స్వయం సహాయక సంఘాల సభ్యులను ఆయా గ్రూపులీడర్లు, ఆర్‌పీలు, వలంటీర్లు, స్థానికంగా ఉన్న చోటా నాయకుల ద్వారా రప్పించినట్లు తెలిసింది. ఇలా ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకూ బస్సులు, మీటింగ్‌లో మగ్గిపోవడంతో చాలామంది మహిళలు ఆ పార్టీనాయకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.300 కోసం ఇన్ని కష్టాలు అవసరమా? అంటూ నిట్టూర్చారు.

ఎండకు ఎండుతూ..ఉక్కను భరిస్తూ..

మదనపల్లెలో సాయంత్రం జరిగిన సిద్ధం సభకు ఉదయాన్నే ఆర్టీసీ బస్సులను పంపించేశారు. అక్కడ ప్రజలను లోడ్ చేసుకుని, మధ్యాహ్నమే బయలుదేరారు. సమావేశానికి ఆరేడుగంటల సమయం ఉండగానే బస్సులు నింపేడయంతో ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడ్డారు. ముఖ్యంగా మహిళల బాధలు వర్ణనాతీతంగా మారాయి. ఎక్కడ పడితే అక్కడ రోడ్ల పక్కన ఆర్టీసీ బస్సులను ఆపేసి చెట్ల కింద సేద తీరారు. ఎండకు ఎండుతూ...ఉక్కపోత భరించలేక అల్లాడిపోయారు. ఇక్కడి మదనపల్లె సభకు 1037 ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేసినట్లు చెబుతున్నారు. ప్రతి గ్రామానికి రెండు నుంచి మూడు బస్సులు ఏర్పాటు చేశారు. ఇలా ఒక్కో నియోజకవర్గానికి 70-100 బస్సులు పంపించారు. ఇలా అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి, శ్రీసత్యసాయి, అనంతపురం, కడప, కర్నూలు జిల్లాలకు కూడా బస్సులను పంపించారు. జగన్ బస్సు యాత్ర ప్రారంభమైన గత నెల 25వ తేదీ నుంచి జగన్ సేవలో ఉన్న ఆర్టీసీ బస్సులను అలాగే రోజువారీ అద్దెతో కొనసాగిస్తున్నట్లు చెబుతున్నారు. ఈ క్రమంలో కర్నూలు, నంద్యాల డిపోల బస్సులు కూడా ఇక్కడ దర్శనమిచ్చాయి.

నా ఎస్సీలు, నా ఎస్టీలు...అంటే ఇదేనా?

- దళిత ప్రజాప్రతినిధికి దక్కని చోటు

మదనపల్లెటౌన్, ఏప్రిల్ 2: సీఎం జగన్ ఏ బహిరంగ సభలో చూసినా నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు అంటూ గొప్పలు చెప్పుకుంటున్నారే కాని మదనపల్లెలో మంగళవారం నిర్వహించిన మేమంతా సిద్ధం బహిరంగ సభలో ఓ దళిత మహిళా ప్రజాప్రతినిధికి అవమానం జరిగింది. అన్నమయ్య జిల్లా మదనపల్లె టిప్పుసుల్తాన్ మైదానంలో నిర్వహించిన మేమంతా సిద్ధం సభా వేదికపై కూర్చునేందుకు మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు, పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, సీనియర్ నేతలైన వారితో మొత్తం 99 మందిని వేదిక మీదకు అహ్వానిస్తూ జాబితా సిద్ధం చేశారు. ఓ వర్గం నాయకులు వారి ప్రత్యర్థి నాయకుల పేర్లను ఈ జాబితాలో లేకుండా చేశారని ఆరోపణలు వచ్చాయి. మదనపల్లె ఎంపీపీగా ఎన్నికైన దళిత మహిళ ఇ.రెడ్డెమ్మ పేరు ఈ జాబితాలో లేదు. మండలానికి ప్రథమ పౌరురాలైన ఎంపీపీ రెడ్డెమ్మ పేరు జాబితాలో లేకపోవడంతో ఆమె బహిరంగ సభకు వెళ్లలేక ఇంటికే పరిమితమయ్యారు. అలాగే ఎంఎస్ఎంఈ రాష్ట్ర డైరెక్టర్, చిత్తూరు నియోజకవర్గ వైసీపీ పరిశీలకులు అయిన ఎస్.ఆనంద పార్థసారథి పేరు కూడా వేదికపై కూర్చునే జాబితాలో లేకపోవడం గమనార్హం. దీంతో మనస్థాపం చెందిన వీరిద్దరూ సభకు వెళ్లలేక, వెళ్లినా అవమానం జరుగుతుందని ఇళ్లకే పరిమితమయ్యారు. ఈ విషయంపై మదనపల్లెలో పెద్ద చర్చే జరుగుతోంది.

జిల్లా అంశాలను ప్రస్తావించని జగన్

- హామీల ఊసేలేదు
- సీఎం హోదాలో మూడోసారి వచ్చినా శూన్యమే

సీఎం హోదాలో జగన్‌మోహన్‌రెడ్డి మూడోసారి మదనపల్లెకు వచ్చారు. గతంలో ఆయన ఇచ్చిన హామీలు, అమలు తీరును ఏమాత్రం ప్రస్తావించకుండానే మంగళవారం నాటి సమావేశాన్ని ముగించారు. మేమంతా సిద్ధం ఎన్నికల ప్రచారంలో భాగంగా బస్సుయాత్ర పేరుతో మంగళవారం మదనపల్లెలోని టిప్పుసుల్తాన్ మైదానంలో బహిరంగ సభ జరిగింది. ఈ ఎన్నికల్లో హామీలు ఇవ్వడంతో పాటు గతంలో ఇచ్చిన హామీలను ఏ మేరకు నెరవేర్చారో, స్థానికంగా ఉన్న ఎమ్మెల్యే ఏ మేరకు హామీలు అమలు చేశారో వివరిస్తారని ప్రజలంతా ఎదురు చూశారు. అలాగే ప్రతిపక్షం ప్రకటించినట్లుగా తాను మరోసారి అధికారంలోకి వస్తే మదనపల్లెను జిల్లా చేస్తామని ప్రకటన చేస్తారని కూడా భావించారు. మరోవైపు ఇక్కడి చేనేత, టమోటా రైతుల స్థితిగతులు, జిల్లాలోని ప్రధానమైన అన్నమయ్య, పింఛా ప్రాజెక్టుల పునర్నిర్మాణంపై మాట్లాడతారని జిల్లా ప్రజలు, రైతాంగం వేయికళ్లతో ఎదురు చూశారు. వీరి ఆశలు అడియాశలు చేసేలా సీఎం ఏ వర్గం గురించి కూడా నోటి మాట ఎత్తలేదు. ముఖ్యంగా జిల్లాలోని ప్రధాన సమస్యలు, దీర్ఘకాలిక సమస్యలు, అర్థంతరంగా ఆగిన ప్రాజెక్టుల ప్రస్తావనే లేకపోవడం నిరాశకు గురి చేసిందని చెప్పవచ్చు. అలాగే మదనపల్లెలో ట్రాఫిక్ సమస్య, మొరవలకు నోచుకోని చిప్పిలి, గుట్టకిందపల్లె సమ్మర్‌స్టోరేజీ ట్యాంకులు, నిరుపయోగంగా మారిన నీటిశుద్ధి ప్లాంటు, టమోటా ఆధారిత పరిశ్రమ, మదనపల్లె పట్టుచీరలకు బ్రాండ్ ఇమేజ్ కల్పన, ఉక్కడి నిరుద్యోగులకు ఉపాధి కల్పనకు పరిశ్రమల ఏర్పాటు, కూలీలకు ఉపాధి మార్గాలు, తదితర ఎన్నో అంశాలు ఉన్నాయి. కానీ ఇక్కడి ప్రజల ఆశలు, అంచనాలు తలకిందులు చేస్తూ జగన్ ముందుకెళ్లారు. కేవలం ఎన్నికల్లో ఓట్లు రాబట్టుకునేందుకు ప్రతిపక్షాలపై మాటల దాడి, ఉమ్మడి కుటుంబాన్ని విమర్శ, మీడియాపై అక్కసు మినహా సీఎం పర్యటనలో జిల్లా వాసులకు ఒరిగిందేమీ లేదని ప్రజలు పెదవి విరుస్తున్నారు. జగన్ రాకతో ఎదురైన ఇబ్బందులు, ట్రాఫిక్ కష్టాలే మిగిలాయని ప్రజలు నిట్టూరుస్తున్నారు.






ములకలచెరువులో రోడ్డు కిరువైపులా విద్యుత్ స్తంభాలకు కట్టిన ఫ్లెక్సీలు, జెండాలు, ములకలచెరువులో ఇండియన్ బ్యాంకుపై కట్టిన జెండాలు, విద్యుత్ తీగలు తొలగిస్తున్న సిబ్బంది, ములకలచెరువు బస్టాండులో పడిగాపులు కాస్తున్న ప్రయాణికులు, జగన్ సభా వేదిక వద్దకు రాగానే వెళ్లిపోతున్న జనం

నిబంధనలకు పాతర

- ఆర్టీసీ బస్సులకు వైసీపీ జెండాలు
- సిద్ధం సభకు వలంటీర్

నుండుపల్లె, ఏప్రిల్ 2: ఎన్నికల కోడ్ అమలులో ఉన్నా ఆర్టీసీ బస్సులకు వైసీపీ జెండాలు, పోస్టర్లు కట్టి మదనపల్లెలో జరిగిన మేమంతా సిద్ధం సభకు జనాలను తరలించారని విమర్శలు వస్తున్నాయి. మాచిరెడ్డిగారిపల్లె గ్రామ పంచాయతీ నుంచి సభకు తరలించాలని రెండు బస్సులను నియోజకవర్గ నాయకులు పంపించారు. అయితే వైసీపీ నాయకులు, కార్యకర్తలు బస్సు ఎక్కకపోవడంతో స్థానిక ప్రజలు కూడా సభకు వెళ్లేందుకు మొగ్గు చూపలేదు. దీంతో రెండు బస్సులు ఖాళీగా పొలిమేర దాటించినట్లు వైసీపీ నాయకులే గుసగుసలాడుకున్నారు. అదేవిధంగా మరికొన్ని గ్రామాలకు పంపించిన బస్సులు ఐదు, పది మందితో వెను తిరగడంతో ప్రజల్లో తీవ్ర స్థాయిలో వ్యతిరేకత ఉందని స్థానికులు మాట్లాడుకున్నారు.

సిద్ధం సభ బస్సులో వలంటీర్

నుండుపల్లె మండల పరిధిలోని గుండ్లపల్లె రెవెన్యూ గ్రామ పరిధిలోని ఊరమాదిగ పల్లెకు చెందిన వలంటీర్ గణేశ్ మదనపల్లెలో మేమంతా సిద్ధం సభకు తాను వెళ్లడంతో పాటు గ్రామంలోని పలువురిని బస్సులో తీసుకెళ్లినట్లు ఆ గ్రామస్థులు తెలిపారు. మరి కొంతమంది వలంటీర్లు కూడా సిద్ధం సభకు తరలివెళ్లినట్లు తెలుస్తోంది.


బస్సులో సిద్ధం సభకు వెళుతున్న వలంటీర్ గణేశ్

పెరిగిన టమోటా ధరలు

- మదనపల్లె మార్కెట్‌లో కిలో రూ.32

మదనపల్లెటౌన్, ఏప్రిల్ 2: మదనపల్లె మార్కెట్ యార్డులో టమోటా ధరలు రోజురోజుకు పెరుగుతూనే ఉన్నాయి. వారం రోజుల క్రితం నాణ్యమైన టమోటా ధర కిలో రూ.20 ఉండగా నేడు ఇదే రకం టమోటా ధర కిలో రూ.32కు చేరుకుంది. రెండో రకం టమోటా ధర గత వారం కనిష్ఠంగా కిలో రూ.10 పలుకగా నేడు కిలో రూ.16కు చేరుకుంది. ఎండ తీవ్రత పెరుగుతూ ఉండటంతో పాటు టమోటా సాగుకు సరిపడా నీరు బోర్లలో తగ్గిపోతుండటంతో టమోటా దిగుబడి గణనీయంగా తగ్గిపోయింది. మదనపల్లె మార్కెట్‌కు నెల రోజుల క్రితం ప్రతిరోజూ 100 మెట్రిక్ టన్నుల టమోటా విక్రయానికి రాగా నేడు కేవలం సగానికి సగం తగ్గిపోయి 50 మెట్రిక్ టన్నులు మాత్రమే విక్రయానికి వచ్చింది. దీంతో వ్యాపారుల మధ్య డిమాండ్ పెరిగి మొదటిరకం టమోటా కిలో గరిష్ఠంగా రూ.32 పలుకగా, రెండో రకం టమోటా కనిష్ఠంగా రూ.16 పలికింది. ఏప్రిల్ నెలాఖరు వరకు ఈ ధరలు ఇలాగే కొనసాగే అవకాశాలు ఉన్నాయి. సాధారణంగా మార్చి నెలలోనే మదనపల్లె ప్రాంతంలో టమోటా సీజన్ ప్రారంభమయ్యేది. కానీ ఈసారి మార్చి, ఏప్రిల్ తప్పించి మే నెలలో టమోటా దిగుబడి వచ్చేలా రైతులు పంట సాగు చేస్తున్నారు. దీంతో మే, జూన్, జూలై నెలల్లో మదనపల్లె మార్కెట్ యార్డు టమోటాలతో నిండిపోనుంది.


మదనపల్లె మార్కెట్‌కు వచ్చిన టమోటాలు

వడదెబ్బ మరణాలను నివారించండి



వైద్య సిబ్బందికి సూచనలు ఇస్తున్న డీఎంఅండ్‌హెచ్‌వో కొండయ్య

రాయచోటిటౌన్, ఏప్రిల్ 2: వాతావరణంలో ఎండ వేడిమి పెరిగినందున ప్రజలకు అవగాహన కల్పిస్తూ వడదెబ్బ మరణాలను నివారించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొండయ్య పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నెల మొదటి మంగళవారం జరిగే ఆశాడే సమావేశాల్లో భాగంగా రాయచోటి మండల పరిధి లోని యండపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న సమావేశాన్ని డీఎంహెచ్‌వో ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడదెబ్బ, ఎండదెబ్బ గురించి తెలుపుతూ ఎక్కువ ఉష్ణోగ్రతల తాకిడికి గురైన కారణంగా శరీరంలోని వేడిని నియంత్రించే విధానం విఫలమై ప్రాణాపాయ పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు ఎండకు బయట తిరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ శైలజ, టీబీ, లెప్రసీల గురించి సమగ్రంగా వివరించారు. కార్యక్రమంలో జిల్లా పారామెడికల్ ఆఫీసర్ రవికుమార్, సబ్‌యూనిట్ అధికారి జయరామయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ బలరామరాజు, యండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ జ్యోతి, హెల్త్ సూపర్‌వైజర్లు వెంకటేశ్వర్‌రెడ్డి, రమణమ్మ, ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ విశ్వనాథరెడ్డి, ఏఎన్‌యంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ఉద్యాన యూనివర్సిటీ వార్షికోత్సవం



పరిశోధన స్టాల్స్‌ను తిలకిస్తున్న డాక్టర్ డి.రవీంద్ర, కళాశాల బృందం

రైల్వేకోడూరు(రూరల్) ఏప్రిల్ 2: మండలంలోని అనంతరాజుపేట పంచాయతీలో ఉన్న డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన యూనివర్సిటీ 14వ వార్షికోత్సవం కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఉద్యాన కళాశాల డిప్యూటీ జనరల్ మేనేజర్ డాక్టర్ డి.రవీంద్ర పాల్గొని విద్యార్థుల ఉత్పత్తుల ప్రదర్శన స్టాల్స్‌ను ఆసక్తితో వీక్షించారు. విద్యార్థులు పండించిన వివిధ రకాల ఉత్పత్తుల గురించి వివరాలను అడిగి తెలుసు కున్నారు. అనంతరం పామాయిల్ సాగు, సీడ్ గార్డెన్ ఎగుమతి గురించి వాటి భవిష్యత్ అభివృద్ధి విద్యార్థులకు వివరించారు. అసోసియేట్ డీన్ డాక్టర్ కె.గోపాల్ మాట్లాడుతూ కళాశాల అభివృద్ధి, విద్యార్థుల పురోగతి పరిశోధనలను వివరించి వారిని అభినందించారు. జోనల్ హెడ్ ఆఫ్ రిసర్చ్ డాక్టర్ కె.టి.వెంకట రమణ యూనివర్సిటీ చరిత్ర, పరిశోధన స్థానాలను వాటి ప్రత్యేకతను, చేసిన అభివృద్ధి గురించి విశ్లేషించారు. అనంతరం వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడలలో గెలిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత



వన్యప్రాణుల కోసం కుంటల్లో నీళ్లు నింపుతున్న అటవీ శాఖాధికారులు

సిద్దవటం, ఏప్రిల్ 2: అడవిలోని వన్యప్రాణులను కాపాడాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని రేంజ్ అధికారి కళావతి, డిప్యూటీ రేంజ్ అధికారి ఓబులేసు పేర్కొన్నారు. అడవిలోని వన్యప్రాణులను కాపాడేందుకు, వాటి సంఖ్య పెంచేందుకు జిల్లా ఫారెస్ట్ అధికారి సందీప్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రణాళిక రూపొందించామన్నారు. సిద్దవటం రేంజ్ పరిధిలోని బేస్ క్యాం పులను ఏర్పాటు చేసి స్మగ్లర్ల ఆటకట్టించేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ఆమె తెలియజేశారు. ఎండలు విపరీతంగా పెరుగుతుండటంతో వన్యప్రాణులు దాహం తీర్చేందుకు నీటి తొట్టెలను, నీటి కుంటలను ఏర్పాటు చేశామన్నారు. నీటి తొట్ల వద్ద వేటగాళ్లు వన్నె ప్రాణాలను వేటాడుకుండా సీసీ కెమెరాలతో పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. కొండ ప్రాంతంలో కొంతమంది ఆకతాయిలు నిప్పు పెడుతున్నారని.. వాటిని నివారించేందుకు గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలి పారు. గ్రామసభలు ఏర్పాటు చేసి అటవీ సంపద గురించి ప్రజలకు వివరిస్తున్నామన్నారు. కార్యక్రమంలో అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

వైవీయూ స్నాతకోత్సవ దరఖాస్తుల గడువు పొడిగింపు

కడప (ఎడ్యుకేషన్), ఏప్రిల్ 2: వైవీయూ స్నాతకోత్సవంలో పట్టాలు పొందడానికి దరఖాస్తుల స్వీకరణ గడువు ఈ నెల 4 వరకు పొడిగించినట్లు వైస్ చాన్సలర్ ప్రొఫెసరు చింతా సుధాకర్ వెల్లడించారు. ఒరిజినల్ సర్టిఫికెట్ల పరిశీలన ఈ నెల 8 వరకు కొనసాగుతుందన్నారు. విద్యార్థుల అభ్యర్థన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఇప్పటిదాకా వివిధ డిగ్రీల పట్టాల కోసం 11725 మంది దరఖాస్తు చేసుకున్నరన్నారు. విద్యార్థులు సకాలంలో దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు.

కోడ్ ఉల్లంఘనపై ఇద్దరికి నోటీసులు

మైదుకూరు, ఏప్రిల్ 2: ఎన్నికల కోడ్ అతిక్రమించారనే ఫిర్యాదు మేరకు మైదుకూరు నియోజకవర్గంలో వలంటీరుతో పాటు ఆర్టీసీ కార్మికుడికి ఎన్నికల సంఘం నోటీసులు జారీ చేసింది. పెన్షన్లు పంపిణీ విషయంపై సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారం చేసిన స్థానిక 5వ సచివాలయం పరిధిలోని మూలే శ్రీనివాసులరెడ్డిపై సోమవారం ఆంధ్రజ్యోతిలో కథనం ప్రచురితమైంది. దీంతో పాటు వైసీపీ అభ్యర్థి శెట్టిపల్లె రఘురామిరెడ్డి వెంట ఖాజీపేట మండలంలో ప్రచారంలో ఆర్టీసీ ఉద్యోగి శ్రీనివాసులరెడ్డి పాల్గొనడంపై టీడీపీ అభ్యర్థి పుట్టా సుధాకర్ ఆర్వోకు ఫిర్యాదు చేశారు. వారికి మంగళవారం సంబంధిత అధికారులు నోటీసులు జారీ చేశారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసులో నలుగురికి జైలు శిక్ష

రాయచోటిటౌన్, ఏప్రిల్ 2: డ్రంకెన్ డ్రైవ్ కేసులో నలుగురికి మూడు రోజుల పాటు జైలుశిక్ష విధిస్తూ మంగళవారం రాయచోటి అడిషినల్ జూనియర్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శారద తీర్పు చెప్పారు. మద్యం సేవించి రాయచోటి పట్టణంలో వాహనాలు నడుపుతుండగా ట్రాఫిక్ పోలీసులు సంబేపల్లె మండలం మద్దెన వడ్డెపల్లెకు చెందిన దేరంగుల చెన్నక్రిష్ణ, ఎస్ఎన్ కాలనీకి చెందిన షేక్.బాబా, రాజులకాలనీకి చెందిన వంగిమళ్ల గణేశ్, కేతంరెడ్డి నాగసుబ్బారెడ్డిలపై డ్రంకెన్ డ్రైవ్ కింద కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచగా.. జడ్జి శారద మూడు రోజులు జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు.

ఉరి వేసుకుని విద్యార్థిని ఆత్మహత్య



నాగేశ్వరి మృతదేహం

చాపాడు, ఏప్రిల్ 2: మండలంలోని పల్లవోలు గ్రామ దళితవాడలో మంగళవారం చిరికోళ్ల నాగేశ్వరి (17) అనే విద్యార్థిని ఇంటిలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఏఎస్‌ఐ నాగేంద్రప్రసాద్ వివరాల మేరకు.. నాగేశ్వరి సీబీఐటీ కాలేజీలో డిప్లమా మొదటి సంవత్సరం చదువుతోంది. గత కొంత కాలంగా కడుపు నొప్పితో బాధపడుతుండేది. కడుపు నొప్పి ఎక్కువ కావడంతో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడింది. ఈమేరకు విద్యార్థిని తండ్రి సుబ్బరాయుడు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు ఏఎస్‌ఐ తెలిపారు.

వైసీపీ అరాచక పాలనను అంతం చేద్దాం.. భూపేశ్‌రెడ్డి

● ప్రాణాలు ఎదురొడ్డి పోరాడాలి...బీటెక్ రవి





వేంపల్లెలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న బీటెక్ రవి, పక్కన భూపేష్‌రెడ్డి, హాజరైన వేముల, వేంపల్లె మండలాల టీడీపీ శ్రేణులు

వేంపల్లె, ఏప్రిల్ 2: రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్న వైసీపీని అంతం చేసి.. సంక్షేమం-అభివృద్ధి చేసే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి తెచ్చుకోవాల్సిన అవసరం ఉందని టీడీపీ కడప ఎంపీ అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి తెలిపారు. గతంలో మాదిరి పరిస్థితి ఉండదు. ఈసారి అధికారంలోకి వచ్చాక కార్యకర్తలకు వందశాతం అధికారాలిస్తామని చంద్రబాబు చెప్పినట్లు మాజీ ఎమ్మెల్సీ, పులివెందుల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవి తెలియజేశారు. వేంపల్లెలో కల్యాణ మండపంలో మంగళవారం వేంపల్లె, వేముల మండలాల టీడీపీ కార్యకర్తలతో సమావేశం జరిగింది. భూపేశ్‌రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల్లో వివేకానందరెడ్డి హత్యను రాజకీయంగా వాడుకొని టీడీపీపై బురదజల్లుతూ ఓట్లు దండుకున్నారని, చివరకు హత్య ఎవరు చేశారో అందరికి తెలుసన్నారు. బటన్ నొక్కుతూ సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు చెప్పుకుంటున్న జగన్ కరెంటు బిల్లులు, ఆర్టీసీ చార్జీలు, నాశిరకం మందుతో ప్రజలను పీల్చి పిప్పిచేశారన్నారు. రైతుకు సక్రమంగా 7గంటల విద్యుత్ సరఫరా చేయలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉందన్నారు. నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ లేదు, కడప-బెంగుళూరు రైల్వేలైన్ గురించి పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కష్టపడి పనిచేసే వారికి టీడీపీ గుర్తింపునిస్తుందని చెప్పడానికి ఎంపీ టికెట్ నాకివ్వడమే నిదర్శనమన్నారు.

బీటెక్ రవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు గ్రామస్థాయి నుంచి ఈ 40 రోజులు కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. వైసీపీ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రజల దృష్టికి తీసుకెళ్లేందుకు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. గతాన్ని మరవండి, నేను చంద్రబాబునాయుడును నమ్మి ప్రాణాలు ఎదురొడ్డి పనిచేస్తున్నా, మీరు నన్ను నమ్మి ప్రాణాలు ఎదురొడ్డి పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. వైసీపీ అధికారంలో ఉంటే వందశాతం ఆపార్టీ కార్యకర్తలు అధికారం అనుభవిస్తారు, టీడీపీ అధికారంలో ఉన్నా 25శాతం కూడా అనుభవించలేదని, ఈ విషయాన్ని చంద్రబాబు దృష్టికి తీసుకెళితే ఈసారి పరిస్థితి అలా ఉండదు, అందరు నాయకులు, కార్యకర్తలు గౌరవిస్తారు, వారితో పనిచేయించేలా అవకాశం కల్పించాలని చెప్పారని, అందుకు మీరే సాక్ష్యమని బీటెక్ రవి పునరుద్ఘాటించారు. అనంతరం భూపేష్‌రెడ్డిని పలువురు సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు పార్థసారధిరెడ్డి, మండల కన్వీనర్ మునిరెడ్డి, వక్ఫ్‌బోర్డు మాజీ డైరెక్టర్ దర్బార్, సీనియర్ నాయకులు ఎస్‌బీ జయరామిరెడ్డి, షబ్బీర్, బాలస్వామిరెడ్డి, జగన్నాథరెడ్డి, రామగంగిరెడ్డి, ఎద్దుల శేషారెడ్డి, రఘునాథరెడ్డి, మండల ఉపాధ్యక్షులు భద్ర, పట్టణ అధ్యక్షులు ఆర్వీ రమేష్, వేముల నాయకులు బ్రహ్మయ్య, అంకిరెడ్డి, ఓబులరెడ్డియాదవ్, చాగలేరు భాస్కర్‌రెడ్డి, డాక్టర్ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సుగవాసిని కలిసిన టీడీపీ నేతలు





సుగవాసి సుబ్రమణ్యంను కలిసి మద్దతు తెలుపుతున్నపత్తిపాటి కుసుమకుమారి, రాచపల్లె పంచాయతీ టీడీపీ నేతలు

రాయచోటిటౌన్, ఏప్రిల్ 2: రాజంపేట అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్ర మణ్యంను మంగళవారం రాజంపేట నియోజకవర్గానికి చెందిన పలువురు టీడీపీ నేతలు కలిసి తమ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకురాలు పత్తిపాటి కుసుమకుమారి ఆయనను శాలువాతో సన్మానించారు. ఒంటిమిట్ట మండలం ఉపసర్పంచ్ శంకరయ్య, వీరబల్లి మండలం ఈడిగపల్లికి చెందిన పలువురు, ఒంటిమిట్ట మండలం రాచపల్లి పంచాయతీకి చెందిన టీడీపీ నాయకులు హరికృష్ణం రాజు, ముప్పాళ్ల విష్ణురాజు, రవిచంద్రరాజు, శేఖర్‌రాజు, నరసింహారాజు, బాలరాజు, సుబహాన్, సుబ్బరాయుడు తదితరులు సుగవాసి సుబ్రమణ్యంను కలిసి శాలువాతో సత్కరించి మద్దతు ప్రకటించారు.

జగన్ వచ్చారు..జనానికి కష్టాలు తెచ్చారు



కాండ్లమడుగు క్రాస్‌లో జాతీయ రహదారిపై వాహనాలను ఆపివేసిన పోలీసులు

బి.కొత్తకోట,ఏప్రిల్ 2: వైసీపీ అధినేత జగన్‌రెడ్డి చేపట్టిన రోడ్‌షో సామాన్య జనానికి, దూర ప్రాంత ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు తెచ్చిపెట్టింది. సోమవారం రాత్రికి జిల్లా సరిహద్దు చీకటిమానిపల్లె శివారులో విడిది చేసిన సీఎం జగన్ మంగళవారం ఉదయం 10.40 కి బస్సుయాత్ర ప్రారంభించారు. ఇందులో భాగంగా చెన్నై జాతీయ రహదారిపై బి. కొత్తకోట మండల పరిధిలోకి వచ్చే తుమ్మనంగుట్ట, గోళ్లపల్లి, అమరనారాయణపురం(కాండ్లమడుగుక్రాస్)ల మీదుగా మదనపల్లె వైపునకు బస్సుయాత్ర సాగింది. కాగా ఈ బస్సుయాత్ర సామాన్య జనానికి శాపంగా మారింది. దారి పొడవునా పోలీసులు మదనపల్లె వైపు వచ్చే వాహనాలను ఆపేశారు. దీంతో గంటల తర బడి ట్రాఫిక్ నిలిచిపోయింది. సీఎం కాన్వాయ్‌కు ఎదురు వెళ్లే వాహ నాలను సైతం పోలీసులు అడ్డుకున్నారు. దీంతో దూరప్రాంతాలకు వెళ్లాల్సిన ప్రయాణికులు తీవ్ర అసహనం వ్యక్తం చేయడం కనిపిం చింది. కాండ్లమడుగు క్రాస్‌లో సీఎం వచ్చిన సమయంలో కరెంటుకో త విధించారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరికి గాయాలు

మదనపల్లె టౌన్, ఏప్రిల్ 2: మదనపల్లె, కురబలకోట మండలా ల్లో జరిగిన రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు గాయపడ్డారు. మదనపల్లె మండలం కురవంకకు చెందిన లక్ష్మీనారా యణ(58) బి.కొత్తకోట మండలంలోని సిరికల్చర్ కేంద్రంలో ఎస్‌టీఏగా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో మంగళవా రం ఉదయం ద్విచక్రవాహనంలో విధులకు వెళుతుండగా మార్గమధ్యంలో కంటేవారిపల్లె వద్ద ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం లక్ష్మీనారాయణను ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రం గా గాయపడిన అతడిని మదనపల్లె ప్రభుత్వాస్పత్రికి తరలిం చగా, పరిస్థితి విషమంగా ఉండటంతో తిరుపతికి రెఫర్ చేశా రు. ఆ మేరకు అవుట్‌పోస్టు పోలీసులు ముదివేడు పోలీసు స్టేషన్‌కు సమాచారం అందించారు. బి.కొత్తకోట మండలం కాండ్లమడుగుకు చెందిన వెంకటరమణారెడ్డి(82) మదనపల్లె పట్టణంలో రోడ్డు దాటుతుండగా వాటర్ క్యాన్‌లు వేసుకుని వెళుతున్న ఆటో ఢీ కొంది. దీంతో ఈ ప్రమాదంలో గాయప డిన అతడిని మదనపల్లె ప్రభుత్వాస్పత్రిలో చేర్పించారు.

అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతి



శ్రీనివాసులు మృతదేహం

పెండ్లిమర్రి, ఏప్రిల్ 2: మండలంలోని యాదవాపురం గ్రామానికి చెందిన ఆదిమూలం శ్రీనివాసులు అనే వ్యక్తి మంగళవారం కొత్తపల్లె గ్రామ సమీపంలోని పొలాల్లో అనుమానాస్పదస్థితిలో మృతి చెందాడు. స్థానికులు, పోలీసుల కథనం మేరకు... శ్రీనివాసులు రోజూ మాదిరిగానే పొలం వద్దకు వెళ్లాడు. చీకటి పడ్డప్పటికీ ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పొలం వద్దకు వెళ్లగా అప్పటికే మృతి చెంది ఉన్నాడు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సీఐ నాగరాజు, ఎస్ఐ సునీల్‌కుమార్‌రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహానికి గాయాలు ఉండటంతో శ్రీనివాసులును హత్య చేసి ఉంటారని, ఆయన కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వ్యక్తి అదృశ్యం.. కేసు నమోదు



మండెం సిద్దయ్య

చిన్నమండెం, ఏప్రిల్ 2: రామాపురం మండలం కల్బ నాయుని చెరువుకు చెందిన మండెం సిద్దయ్య (62) అనే వ్యక్తి ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదని తన కుమా రుడు ఇచ్చిన ఫిర్యాదు మేర కు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రమేశ్‌బాబు తెలిపారు. ఎస్ఐ వివరాల ప్రకారం... సిద్దయ్య గత కొంత కాలంగా మతిస్థిమితం సరిగా లేక బాధపడు తుండేవాడు. అతను తన భార్యతో కలిసి మార్చి 22వ తేదీ చిన్న మండెం మండలం చిన్నర్సు పల్లిలోని తన కుమార్తెను చూడడానికి వచ్చారు. అదే రోజు తన కూతురు ఇంట్లో నుంచి బయటకు వెళ్లి ఇంటికి తిరిగి రాకపోయేసరికి చుట్టుప్రక్కల వెతికినా ఆచూకీ తెలియలేదు. అతని కుమారుడు గత నెల 27వ తేదీ చిన్నమండెం పీఎస్‌లో ఫిర్యాదు చేయడంతో మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

పాత కక్షలతో ముగ్గురిపై దాడి

మదనపల్లె అర్బన్, ఏప్రిల్ 2: పాత కక్షల కారణంగా ముగ్గురి పై దాడి చేసి గాయపర్చిన సంఘటన మదనపల్లె మండలంలో చోటు చేసుకుంది. మంగళవారం తాలుకా పోలీసుల కథనం మేరకు మండలంలోని నారమాకుల తాండకు చెందిన మంగే నాయక్, దొరస్వామినాయక్, సంతోష్ నాయక్‌లపై వలసపల్లె పంచాయతీకి చెందిన శివనాయక్ తన అనుచరులతో కలిసి వచ్చి కర్రలతో దాడి చేసి గాయపర్చారు. గాయపడినవారిని స్థానికులు మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. తాలుకా సీఐ శేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఎన్నికల ప్రచారం చేసిన ముగ్గురు ఉద్యోగులపై కేసు నమోదు

కడప (క్రైం) ఏప్రిల్ 2: కడప నగరం ఆర్టీసీ డిపో గ్యారేజీలల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు జగన్‌కు ఓటేయాలంటూ ఆ సంఘం నేతలు ప్రచారం చేయడంతో వారిపై కేసు నమోదు చేసినట్లు వన్‌టౌన్ పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల మేరకు... ఏపీ సచివాలయ ఉ ద్యోగుల సంఘం రాష్ట్ర నేత వెంకటరామిరెడ్డి, ఆర్టీసీ ఉద్యోగ సంఘం నేతలు చల్లా చంద్రయ్య, పకృద్దీన్ మరికొందరు ఆర్టీసీ గ్యారేజీలో జగన్ సంక్షేమ పథకాలను వివరిస్తూ వైసీపీకి ఓటేయాలని ప్రచారం చేయడంతో వారిపై కేసు నమోదు చేసి విచారిస్తున్నామన్నారు.

టీడీపీ కార్యకర్త కారు ధ్వంసం



కార్యకర్తలతో కలిసి పోలీస్‌స్టేషన్‌కు వస్తున్న శ్రీనివాసరెడ్డి

కడప (క్రైం) ఏప్రిల్ 2: కడప నగరం చలమారెడ్డిపల్లె వద్ద మంగళవారం పార్కింగ్ చేసి ఉంచిన టీడీపీ కార్యకర్త హనుమంతు కారును గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. విషయం తెలుసుకున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి సంఘటనాస్థలానికి చేరుకుని కారును పరిశీలించారు. పార్కింగ్ చేసిన తమ కార్యకర్త కారును అధికార పార్టీకి చెందిన వారు ధ్వంసం చేశారని.. వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధితులతో కలిసి రిమ్స్ సీఐకి ఫిర్యాదు చేశారు.

విలువైన ఆస్తి కాజేయాలని దంపతులపై దాడి, హత్యాయత్నం

కురబలకోట, ఏప్రిల్ 2: విలువైన ఆస్తి కాజేయాలని దంప తులపై దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డ సంఘటన మండ లంలో జరిగింది. దీనికి సంబంధించి బాధితుల కథ నం మేరకు వివరాలిలా ఉన్నాయి. మండలంలోని నందిరెడ్డి గారిపల్లె ఎర్రజేనువారిపల్లెకు చెందిన అమరనాథరెడ్డి అతని భార్య రెడ్డెమ్మలకు జాతీయ రహదారికి కూత వేటు దూరంలో విలువైన భూమి ఉంది. ఈ భూమిపై కన్నేసిన స్థానికంగా ఉండే ఓ రౌడీ గ్యాంగ్ స్థానికంగా వారి ప్రత్య ర్థులను లొంగదీసుకుని కొంత నగదును ముట్టజెప్పి వారి వద్ద నుంచి అగ్రిమెంట్ రాసుకున్నారు. దీంతో పాటుగా దంపతుల భూమిని కాజేయడానికి పథకం పన్ని పలుమార్లు బెదిరింపులకు పాల్పడ్డారు. దీనికి ససేమిరా దంపతులు అంగీకరించకపోవడంతో అర్ధరాత్రి వేళలో ఆ గ్యాంగ్ మరియు అనుచరులు, వారికి అనుకూలంగా ఉన్న ప్రత్యర్థులు ఇంట్లోకి చొరబడి దాడి చేసి తీవ్రంగా గాయరిచారు వారి పిల్ల లు 100కు కాల్ చేసినా స్పందించ లేదు. దాడిలో గాయపడ్డ దంపతులను 108 వాహనం సాయంతో మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు ముదివేడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



రంగనాయక ఆలయంలో సాంస్కృతిక కార్యక్రమాలు, తిలకిస్తున్న భక్తులు, అన్నదాన కార్యక్రమం

చిట్వేలి, ఏప్రిల్ 2: ప్రముఖ పుణ్యక్షేత్రమైన నగిరిపాడు రంగనాయకస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. మంగళవారం కాకర్లవారిపల్లె గ్రామస్తులతో కోలాటం, చెక్కభజన కార్యక్రమాలు, పౌరాణిక నాటక ప్రదర్శన నిర్వహించారు. మధ్యాహ్నం కాకర్లవారిపల్లె గ్రామస్తులు దుగ్గిన రాజయ్య, నారాయణమ్మ కుమారులు కార్తీక్, పోలిన సుదర్శన్ కుటుంబ సభ్యులచే అన్నదానం నిర్వహించారు. అదే విధంగా అదే గ్రామస్తులైన కట్టా నారాయణ, ఈశ్వరమ్మల జ్ఞాపకార్థం వారి కుమారులు సుబ్బరా యుడు, చిన్నమ్మ కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా చుట్టుపక్కల గ్రామస్తులు ఆలయానికి పెద్దఎత్తున తరలివచ్చారు.


గాలివీడు: ఎంపీడీవోకు వినతి పత్రం అందజేస్తున్న టీడీపీ నాయకులు


సుండుపల్లె:ఎంపీడీవో అమర్‌నాథ్‌కు వినతి పత్రం అందజేస్తున్న టీడీపీ నాయకులు


రామాపురం ఎంపీడీవోకు వినతిపత్రం అందిస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు


చిట్వేలి పెన్షన్ల పంపిణీ ప్రారంభించాలని వినతిపత్రం ఇస్తున్న టీడీపీ నాయకులు

అసత్య ప్రచారాలను నమ్మకండి

గాలివీడు, ఏప్రిల్ 2: గత రెండు రోజులుగా వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజలకు అసత్య ప్రచారాలను చేస్తోంది. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో నేరుగా నగదు పంపిణీ చేసే కార్యక్రమాల నుండి వలంటరీ వ్యవస్థను తప్పిస్తూ ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. వారికి ప్రభుత్వం అందించిన సెల్‌ఫోన్లు, సిమ్ కార్డులు తక్షణమే స్వాధీనం చేసుకోవాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో సచివాలయ సిబ్బంది, గ్రామ కార్యదర్శుల సేవలను వినియోగించుకుని ఇళ్ల వద్దనే లబ్ధిదారులకు పింఛన్ అందించాలని గాలివీడు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, మండల పరిషత్ అధికారికి వినతి పత్రం సమర్పించారు. మాజీ సర్పంచ్ ప్రభాకర్‌నాయుడు, బీసీ నాయకులు మల్లికార్జున, రెడ్డెప్పనాయుడు, పసల శేఖర్‌రెడ్డి, కోసినేపల్లి వెంకటయ్య, చక్కా బాబు, ఈశ్వర్, శివయ్య, వెనుగోపాల ఎద్దుల, రామాంజులు నాయుడు, వెలిగింటి శ్రీనివాసులరెడ్డి, కరుణాకర్‌రెడ్డి, మేకల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సుండుపల్లె: సచివాలయ ఉద్యోగులతో సుండుపల్లె మండలంలోని సామాజిక పింఛన్లు పంపిణీ చేయించాలని టీడీపీ మండల అధ్యక్షుడు రెడ్డెప్ప కోరారు. మంగళవారం ఎంపీడీవో అమర్‌నాథ్‌కు ఈ మేరకు వినతిపత్రాన్ని అందజేశారు. టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జి శివ కుమార్ నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి ప్రసాద్‌రాజు, బీసీ సెల్ అధ్యక్షుడు రమణయ్య, పార్లమెంట్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు చంద్రమౌళి, ఎల్వీ రమణ, గ్రామ అధ్యక్షుడు సుబ్బరామ్, నాగసుబ్బయ్య, ఓబయ్యనాయుడు, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

రామాపురం: సచివాలయ సిబ్బంది ద్వారా పింఛన్లు ఇండ్ల వద్దనే పంపిణీ చేయాలని మంగళవారం ఎంపీడీవో ప్రభాకర్‌కు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గాజుల ఖాదర్‌బాషా, రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు గడికోట భాస్కర్‌రెడ్డి వినతిపత్రం ఇచ్చారు.

చిట్వేలి: పెన్షన్లకు డబ్బు సమకూర్చలేక వైసీపీ ప్రభుత్వం పంపిణీ వాయిదా వేస్తోందని టీడీపీ నాయకులు ఆరోపించారు. పెన్షన్ల పంపిణీ వెంటనే ప్రారంభించాలంటూ మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా లీగల్ అడ్వైజర్ బాలాజీ మాట్లాడుతూ పెన్షన్ల పంపిణీలో వైసీపీ ప్రభుత్వం వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి టీడీపీ నాయకులుపై అభాండాలు వేయడం సరికాదన్నారు. టీడీపీ వైస్ ప్రెసిడెంట్ వెంకటేష్‌రాజు, జనసేన నాయకులు మాదాసు నరసింహ, రాజంపేట పార్లమెంటు టీడీపీ అధికార ప్రతినిధి బాలకృష్ణ యాదవ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు యశ్వరయ్య, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి ఈశ్వరయ్య, మైనారిటీ మండల అధ్యక్షుడు కరీంబాషా, కంచర్ల సుధీర్‌రెడ్డి, పురం రమణయ్య, రమణ యాదవ్, రియాజ్, పెంచలయ్య, రాజు, నాయుడు పాల్గొన్నారు.

సిద్దవటం: వలంటీర్ల సెల్‌ఫోన్లు వెంటనే స్వాధీనం చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటు కార్యదర్శి నాగమునిరెడ్డి తెలుగుదేశం పార్టీ నేతలు ఎంపీడీవోకు వినతిపత్రం సమర్పించారు. నాయకులు గంజి సుబ్బరాయుడు, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

వీరబల్లి: వైసీపీ ప్రభుత్వం ఆడుతున్న నాటకాలకు స్వస్తి పలికి వెంటనే పింఛన్ వెంటనే పంపిణీ చేయాలంటూ మండల టీడీపీ అధ్యక్షుడు భానుగోపాల్‌రాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు టీడీపీ నాయకులతో కలిసి ఎంపీడీవో రామచంద్రారెడ్డికి మంగళవారం వినతి పత్రం అందజేశారు. సీనియర్ నాయకులు సురేంద్రారెడ్డి, నాగ సుబ్బయ్య నాయుడు, శ్రీధర్‌రెడ్డి, జైచంద్రారెడ్డి, నేతి రమేశ్‌బాబు, ఆంజనేయరెడ్డి, పవర్‌కల్యాణ్, వినయ్, మహేశ్, శివ పాల్గొన్నారు.

పెనగలూరు : సచివాలయాల సిబ్బంది ద్వారా లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేయాలని తెలుగుదేశం పార్టీ నాయకులు మంగళవారం ఎంపీడీవో హరిప్రసాద్‌రెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. రాజంపేట పార్లమెంటు తెలుగు యువత అధ్యక్షులు ఎన్.రాంప్రసాద్ నాయుడు, రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి షామీర్, మురళీకృష్ణ, హరిప్రసాద్‌రెడ్డి, కొత్త పెద్దకృష్ణయ్య, శ్రీరామసుబ్బయ్య, మోపూరి శ్రీనివాసులు, డాక్టర్ రామకృష్ణయ్య, మాజీ సర్పంచ్ అరిఫ్‌బాబు, నాయకులు కె.శ్రీనివాసులు, వై.హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

సుధాకర్‌రాజుకు పరామర్శ

సుండుపల్లె, ఏప్రిల్2: పొలిమేరపల్లె గ్రామ పంచాయతీ చెందిన టీడీపీ నేత కొండూరు సుధాకర్‌రాజును మంగళవారం టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ప్రసాద్‌బాబు పరామర్శించారు. సోమవారం రోడ్డు ప్రమాదంలో ఆయన గాయపడడంతో పరా మర్శించి త్వరగా కోలుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొలిమేరపల్లె గ్రామస్తులు, టీడీపీ నాయకులు రెడ్డి రామరాజు, చంద్రశేఖర్‌రాజు, నాగరాజు, కుమార్‌రెడ్డి, యుగంధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో వసతుల పరిశీలన

సంబేపల్లె, ఏప్రిల్ 2: సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో భా గంగా పోలింగ్ కేంద్రాల్లో వసతులను ఆర్డీవో రంగస్వామి మంగళ వారం పరిశీలించారు. మండలంలోని దేవళం పేట, కడయాల వాండ్లపల్లె, పెద్ద బిడికి, పోతువాండ్లపల్లె, కటు గుత్తపల్లె, ఎస్. సోమవరం, వట్టంవాండ్లపల్లె పోలిం గ్ కేంద్రాలను పరిశీలించారు. విద్యుత్ సౌకర్యం, మరుగుదొడ్లు, తాగునీటి వసతి పలు అంశాలపై పరిశీలించి అధికారులతో మాట్లాడారు. ఎన్నికల విధులకు వచ్చే పోలింగ్ సిబ్బందికి వసతులు కల్పించాలని కోరారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌లో ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు, మండల సర్వేయర్ రామాంజులు, వీఆర్‌వో రియాజ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి


రాంప్రసాద్‌రెడ్డికి హారతి పడుతున్న మహిళలు

రామాపురం, ఏప్రిల్2: నారా చంద్రబాబునాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని రాయచోటి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. మండలంలోని చిట్లూరు పంచాయతీ చెరువుముందరపల్లి, కొండావాండ్లపల్లె, హరిజనవాడ, రాఘవరెడ్డిగారిపల్లె, చెనిక్కాయలపల్లి, మజ్జిగవాండ్లపల్లె, ముసలిరెడ్డిగారిపల్లె, చిట్లూరు కస్పా, నారాయణరెడ్డిపల్లె, హరిజనవాడల్లో మంగళవారం టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టీడీపీకి ఓట్లు వేసి గెలిపిస్తే నియోజకవర్గం అభివృద్ధి చేసి చూపిస్తానని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. అనంతరం ముసలిరెడ్డిగారిపల్లెలో గాలివీటి సురేంద్రనాథ్‌రెడ్డి ఇంట్లో విలేకరులతో మాట్లాడుతూ రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, వైసీపీ నాయకులు టీడీపీ నాయకులను, కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, అలాంటివి తమ దృష్టికి వస్తే వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. చిట్లూరు హరిజనవాడలో 40 కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలో చేరాయి. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్‌బాషా, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు నాగసుబ్బారెడ్డి, టీడీపీ నాయకులు గడికోట భాస్కర్‌రెడ్డి, బాలిశెట్టి చంద్రమౌళి, గాలివీటి సురేంద్ర రెడ్డి, చిన్నకృష్ణారెడ్డి, లక్ష్మిరెడ్డి, హరినాథ్ రెడ్డి, రమేశ్‌రెడ్డి, ఈశ్వరయ్య, వెంకట్రమణ, దర్బార్, చిన్నప్ప, మల్లికార్జున, శ్రీనివాసులు, సుబ్బయ్య, లక్ష్మయ్య, వినోద్, వెంకట్రామిరెడ్డి, యోగాంజనేయరెడ్డి, దేవ, బాలకృష్ణ, రెడ్డెయ్య, వెంకట సుబ్బయ్య టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'వైసీపీని ఓడిస్తాం'


సమావేశంలో మాట్లాడుతున్న పంతగాని నరసింహ ప్రసాద్

రైల్వేకోడూరు, ఏప్రిల్ 2: వైసీపీని ఓడించడానికి తాను సిద్ధం అని టీడీపీ రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు పంతగాని నరసింహప్రసాద్ తెలిపారు. మంగళవారం రైల్వేకోడూరులోని స్వ గృహంలో కార్యకర్తలు, నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే పోరాటం ప్రారంభించామన్నారు. మొట్టమొదటిగా పిచ్చి తుగ్లక్ వేషంతో ప్రజల్లోకి వెళ్లానన్నారు. రాష్ట్రం బాగుండాలని చంద్రబాబు కోరుకుంటే జగన్ రాష్ట్రాన్ని ఛిన్నాభిన్నం చేశారన్నారు. ప్రజాదర్బార్ కూల్చివేతతోనే వైసీపీ పతనం ప్రారంభమైందన్నారు. కరోనా సమయంలో ప్రజలు ఇంటి నుంచి బయటకు రాలేని స్థితిలో పాటలు పాడి ప్రజల్ని చైతన్యవంతులుగా చేశామని తెలిపారు. 2019 ఎన్నికల్లో తాను ఓడిపోయినా ప్రజల వెంటే ఉన్నానన్నారు. వైసీపీ ప్రభుత్వంలో కేసులు, దాడులు పెరిగినా కార్యకర్తలకు అండగా నిలిచామని తెలిపారు. కోడూరు నియోజకవర్గంలో ప్రజలకు తోడుగా ఉన్నామని తెలిపారు. అధిష్టానానికి తాను చేసిన పనులు తెలుసునని, ఇంకా సమయం ఉందని, పరిశీలకులు పరిశీలించి అధిష్టానానికి తెలియజేయాలన్నారు. ప్రాణాలకు తెగించి కేడర్‌ను కాపాడుకున్నామని తెలిపారు. టీడీపీ సీనియర్ నాయకుడు బొక్కసం చలపతి మాట్లాడుతూ పార్టీ గందరగోళంలో ఉందన్నారు. టిక్కెట్టు జనసేనకు కేటాయించగా, అభ్యర్థి కార్యకర్తల సమావేశం నిర్వహించకుండా ఇతర ప్రాంతాల్లో పర్యటిస్తున్నాడన్నారు. పంతగాని నరసింహప్రసాద్ ఓడిపోయినా నిత్యం ప్రజల్లో ఉన్నాడన్నారు. మేమంతా టీడీపీలోనే ఉంటామన్నారు. గెలుపు దిశగా ఉన్న రైల్వేకోడూరు స్థానాన్ని గందరగోళంలోకి నెట్టేశారని ఆందోళన వ్యక్తం చేశారు. అధిష్ఠానం న్యాయం చేస్తాదని అనుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర తెలుగు యువత నాయకులు బొక్కసం సునీల్, దళిత నాయకులు కూని చంద్రయ్య, నాయకులు బజారు సుబ్రహ్మణ్యం, మండ్ల అమర్‌నాథ్, కస్తూరి దినేష్, మల్లెం హేమంత్, మస్తాన్, సామాజిక సేవా కార్యకర్త మందపాటి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

జనసేన అభ్యర్థి మార్పు లేదు

● కాపు నేత పీవీఎస్ మూర్తి


మాట్లాడుతున్న కాపు నాయకుడు పీవీఎస్ మూర్తి తదితరులు

రైల్వేకోడూరు, ఏప్రిల్ 2: జనసేన అభ్యర్థి యనమల భాస్కర్‌రావును మార్చే ప్రసక్తే ఉండదని ఉమ్మడి జిల్లా కాపు నేత పీవీఎస్ మూర్తి స్పష్టం చేశారు. మంగళవారం రైల్వేకోడూరులోని తులసిరాం కల్యాణ మండపంలో కూటమి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాటాడుతూ ఒకసారి అభ్యర్థిని ప్రకటించిన తర్వాత మార్పు అసాధ్యమని తెలిపారు. వచ్చిన ఊహాగానాలు, తప్పుడు సంకేతాలను కార్యకర్తలు, నాయకులు, ప్రజలు నమ్మవద్దన్నారు. యనమల భాస్కర్‌రావుని ఎమ్మెల్యేగా గెలిపిస్తే రైల్వేకోడూరు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుం దని తెలిపారు. టీడీపీ నేత కస్తూరి విశ్వనాథనాయుడు మాట్లాడుతూ వైసీపీ అరాచక పాలనను అంతం చేయాలని ఉమ్మడి పొత్తుతో వచ్చిన అభ్యర్థిని గెలిపించాలన్నారు. అభ్యర్థి యనమల భాస్కర్‌రావు మాటాడుతూ తాను కోవర్టు కాదన్నారు. తనను నమ్మి పవన్‌కళ్యాణ్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంపిక చేశారన్నారు. తాను చదువుకున్న రోజుల్లో ఎన్నో కష్టాలు పడ్డానని తెలిపారు. తాను చదువుకున్న పాఠశాల ను అభివృద్ధి చేద్దామంటే ప్రజాప్రతినిధులు అడ్డుపడ్డారన్నారు. చివరకు తనపై కేసులు పెట్టించారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ నాయకుడు కమతం నాగరాజుయాదవ్, పారిశ్రామిక వేత్త మాచినేని విశ్వేశ్వర నాయు డు, న్యాయవాది కేజేపీ రెడ్డయ్యనాయుడు బలిజసేన అధ్యక్షుడు సుంకర రవి, జనసేన నాయకులు ఉత్తరాది శివకుమార్, గంధంశెట్టి దినకర్‌బాబు, అనంతరాయులు, మర్రిరెడ్డి ప్రసాద్, యానాదయ్య, పూల రఘు, టీడీపీ నాయకులు కొమ్మా శివ, జి. వెంకటేశ్వర్‌రాజు, నేలపాటి రామచంద్రయ్య, నీలకంఠయ్య, మహిళా నాయకురాళ్లు మెహతా, బాలు ఇందిరమ్మ, దళిత నాయకులు పుల్లెల రమేష్‌బాబు, తేనేపల్లి చిన్నా కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి

పెనగలూరు, ఏప్రిల్ 2: విద్యార్థులు బాల్యం నుండే పర్యావరణాన్ని కాపాడాలని చక్రంపేట ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్‌ఎల్.గోపాలకృష్ణ సూచించారు. నేషనల్ గ్రీన్ ఎనర్జీపై మంగళవారం పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటిలో ప్రతి కుటుంబ సభ్యుడు ఒక మొక్క లెక్కన పెంచితే ఊరూరా వనాలు ఏర్పడతాయన్నారు. అప్పుడు చల్లని వాతావరణంతో పాటు స్వచ్ఛమైన గాలి అందుతుందన్నారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం కూడా పాల్గొన్నారు.

ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు


పూజల్లో పాల్గొన్న భక్తులు

రైల్వేకోడూరు, ఏప్రిల్ 2: పట్టణంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం పూజలు చేశారు. ఆలయ ధర్మకర్త కలపాటి వెంక టే శ్వర్లు, ఆలయ అర్చకులు ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత చేనేత కుటుంబానికి అండగా నిలుస్తాం


ఆర్థిక సాయం అందజేస్తున్న చేనేత సంఘం రాష్ట్ర నాయకులు

ఒంటిమిట్ట, ఏప్రిల్ 2 : బాల సుబ్బా రావు కుటుంబానికి అండగా ఉంటామని అఖిల భారత చేనేత సంఘం రాష్ట్ర ఉపా ధ్యక్షుడు వడ్డి నరసింహులు అన్నారు. మంగళవారం ఆప్కో మాజీ చైర్మన్ గంజి చిరంజీవి, చేనేత సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు జింకా విజయలక్ష్మి, రాష్ట్రంలోని నాలుగు ప్రాంతాల చేనేత సంఘం నాయకులతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. తమవంతుగా 4,46,000 రూపాయల నగదును కుమార్తెకు అందజేశారు. కోస్తా ఆంధ్ర చేనేత సంఘం నాయకుడు సాయికుమార్, రాయలసీమ చేనేత సంఘం నాయకుడు లక్ష్మీనారాయణ, కడప జిల్లా నాయకుడు అవ్వారు సుబ్బరాయుడు, చేనేత నాయకులు వెంకటసాయి కృష్ణ, పిచ్చయ్య, చంద్ర, మావిళ్ల శ్రీహరి పాల్గొన్నారు. ఆత్మహత్య చేసుకున్న సుబ్బారావు కుటుంబానికి కోటి రూపాయలు పరిహారం, పెద్ద కుమార్తె లక్ష్మీప్రసన్నకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, ఇందులో జాప్యం జరిగితే సహించేది లేదని ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి బి.మాధవ స్వామి, పిల్లలమర్రి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళవారం మాధవరంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ముఖ్యమంత్రి సొంత జిల్లా కడపలో అధికారులు, అధికార పార్టీ నేతల భూ దాహానికి అమాయక కుటుంబం బలికావడం విచారకరమన్నారు. రూ. 10వేలు ఆర్థిక సాయం అందించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, ఏపీ మహిళా సమాఖ్య బషీరున్నీస, ఏఐవైఎఫ్ గంగా సురేష్, చేనేత కార్మిక సంఘం గొట్టిముక్కుల బాలాజీ, అమూజుల హరి, బత్తుల గిరిబాబు, గాజువల్లి వెంకటకృష్ణరావు, నీలూరి లక్ష్మయ్య, పల్లా వరప్రసాద్, సీపీఐ మండల కార్యదర్శి యానాదయ్య మున్ని పాల్గొన్నారు..

ప్రభుత్వ ఆసుపత్రిలో ఆశా డే

ఓబులవారిపల్లె, ఏప్రిల్2 : ఆశా డే సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం ఆశ కార్యకర్తలతో వైద్య సిబ్బంది సమావేశమయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ గురు మహేష్, డాక్టర్ దీప కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. గర్భిణులు, బాలింతలు, పసిపిల్లలకు అందించే సేవల వివరాలు ఆరా తీశారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలవుతున్న ప్రజా ఉపయోగ బ్యాంకు కార్యక్రమాలపై విడ్స్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధుల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో నగేష్, హెడ్ నర్సులు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

'సిద్ధం'తో ప్రజలకు ఇబ్బందులు

రాయచోటిటౌన్, ఏప్రిల్ 2: సిద్ధం సభ పేరుతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆర్టీసీ బస్సులను వినియోగించుకుంటూ ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. అంకన్న మండిపడ్డారు. మంగళవారం ఆయన రాయచోటి పట్టణంలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రైవేటు వాహనాలు చాలా ఉన్నా, ఆర్టీసీని వినియోగించడంపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ అధికారులు ఇప్పటికైనా ప్రజల సౌకర్యార్థం బస్సులు తిప్పడానికి ప్రాధాన్యం ఇవ్వాలని వారు కోరారు. రాజకీయ సభలకు ఆర్టీసీ ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం మానుకోకపోతే పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఆయా డిపోల ఎదుట ఆందోళనలు చేస్తామని ఆయన హెచ్చరించారు.

ఏపీఎండీసీ కార్మిక సమస్యలపై చర్చ

ఓబులవారిపల్లె, ఏప్రిల్ 2 : ఏపీఎండీసీ అవుట్‌సోర్సింగ్, ట్రైనింగ్, రెగ్యులర్ కార్మిక సమస్యలపై హైదరాబాదు లోని అసిస్టెంట్ లేబర్ కమిషనర్ (సెంట్రల్) ఆఫీసు అధికారు లతో చర్చించినట్లు కార్మిక సంఘాల నేతలు మంగళవారం తెలిపారు. సమాన పనికి సమాన వేతనంలోని లోటు పాట్లు, ఔట్‌సోర్సింగ్ ట్రైనింగ్ కార్మికుల రెగ్యులరైజేషన్, కారుణ్య నియామకాలు, చనిపోయిన కార్మికుల కుటుంబాలకు గ్రాట్యుటీ చెల్లింపు, హాస్పిటల్‌లో పనిచేసే కార్మి కులు, రిటైర్డ్ అవుట్‌సోర్సింగ్ కార్మికులకు ఇవ్వాల్సిన బెనిఫిట్స్‌పై చర్చించినట్లు తెలి పారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ లేబర్ కమిషనర్ మహేష్ సెట్టికర్, మాజీ అసి స్టెంట్ లేబర్ కమిషనర్ లక్ష్మణ్, ఏపీఎండీసీ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ) జనరల్ సెక్రెటరీ పోకూరు మురళి, మునిశేఖర్, రీహాబిలిటేషన్ యూనియన్ అధ్యక్షుడు సగినాల సుబ్రమణ్యం, కాలవ సుబ్రమణ్యం, షేక్ జిలానీ, గుంటా భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

కిరణ్‌కుమార్‌రెడ్డిని కలిసిన నేతలు


కిరణ్‌కుమార్‌రెడ్డితో కుప్పాల వెంకటసుబ్బయ్య

సిద్దవటం, ఏప్రిల్ 2: మాజీ ముఖ్యమంత్రి, రాజంపేట పార్లమెంటు అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డిని సిద్దవటం మండల టీడీపీ నేత కుప్పాల వెంకట సుబ్బయ్య సోమ వారం రాత్రి కలికిరిలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కుప్పాల మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేస్తానని, అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు శక్తివంచన లేకుండా పని చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలిశెట్టి హరి ప్రసాద్, గ్రంథాలయ మాజీ ఛైర్మన్ రామకోటి రెడ్డి, జనార్దన్‌రావు పాల్గొన్నారు.

రాయచోటిటౌన్: రాజంపేట పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థిచిన నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిని మంగళవారం రాయచోటి బీజేపీ నేతలు అరమాటి శివగంగిరెడ్డి, జానం బాలాజీ యాదవ్, రాజశేఖర్‌రెడ్డి, సుబ్బయ్యస్వామి, వెంకట్రామరాజు, టీడీపీ బీసీ సాధికారిత సమితి రాష్ట్ర కన్వీనర్ గురిగింజకుంట శివప్రసాద్‌నాయుడు, రాయచోటి మండల టీడీపీ నాయకులు అనుంపల్లె రాంప్రసాద్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి తదితరులు ఎ మర్యాద పూర్వకంగా కలిసి శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ నెల 6వ తేదీన రాయచోటి పట్టణంలోని అబి ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్న అభినందన కార్యక్రమానికి ఆయననుప్రత్యేకంగా ఆహ్వానించారు.

ఏపీజీబీకి కావేరి చంద్ర సేవలు అమూల్యం


కావేరి చంద్ర దంపతులను సన్మానిస్తున్న ఏపీజీబీ రీజనల్ మేనేజర్ సుశాంత్‌కుమార్

ఓబులవారిపల్లె, ఏప్రిల్ 2 : చిట్వేలి, కోడూరు, మంగంపేట తదితర ప్రాంతాల్లో పనిచేసి ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకుకు కావేరి చంద్ర వన్నె తెచ్చారని ఆ బ్యాంకు రీజనల్ మేనేజర్ సుశాంత్‌కుమార్ ప్రశంసించారు. మంగంపేట ఏపీజీబీ క్యాషియర్‌గా పని చేస్తున్న కావేరి చంద్ర పదవీ విరమణ సందర్భంగా మంగంపేట బ్రాంచ్ మేనేజర్ సీఎస్ ప్రసాద్, అసిస్టెంట్ మేనేజర్ ప్రమోద్ అధ్యక్షతన జరిగిన సన్మాన సభలో ఆయన మాట్లాడారు. నగిరిపాడు గ్రామ నాయకులు పెరియవరం శ్రీధర్‌రెడ్డి, గాలా నాగరాజారెడ్డి, పోకల శేషయ్య, బ్యాంకు సిబ్బంది పృథ్వీ, శివారెడ్డి తదితరులు మాట్లాడుతూ కావేరి చంద్ర 40 ఏళ్ల ఈ ప్రాంతంలో పనిచేసి అందరి ప్రశంసలు చూ రగొన్నారన్నారు. ఈ సందర్భంగా కావేరి చంద్రతోపాటు ఆయన శ్రీమతిని , సిబ్బంది, ఖాతాదారులు సన్మానించారు.

సద్దలగుట్ట పల్లెలో ఇఫ్తార్ విందు

చిన్నమండెం, ఏప్రిల్ 2: మండలం లోని సద్దలగుట్టపల్లెలో మంగళవారం రాయచోటి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తనయుడు నిశ్చల్ నాగిరెడ్డి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ఇఫ్తార్ విందులో పాల్గొనడం తన అదృష్టమన్నారు. రాయచోటి ఎమ్మె ల్యే ముస్లింలకు తీరని అన్యాయం చేశా రని, తన తండ్రికి ఓటు వేసి టీడీపీని గెలిపిస్తే అన్ని విధాలా ఆదుకుంటామని తెలి పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ముస్లింలు పాల్గొన్నారు.

కోడూరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గోశాల దేవి


రైల్వేకోడూరు, ఏప్రిల్ 2: కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గో శాల దేవిని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మంగళవారం ప్రకటించింది. పుల్లంపేట మండలం అనంతంపల్లె దళితవాడ. 1983 జనవరి 1న జన్మించిన ఆమె పదో తరగతి వరకు చదువుకు న్నారు. 2019లో రైల్వేకోడూ రు స్థానానికి పోటీ చేసి ఓడిపోయారు. ఎస్సీ మాల సామాజిక వర్గంకు చెందిన వారు. 15 ఏళ్లుగా రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషిం చారు. ఇటీవల ఆమెను మహిళా జిల్లా అధ్యక్షురాలిగా అధిష్టానం నియ మించింది. ప్రస్తుతం ఆమెకే కాంగ్రెస్ పార్టీ రైల్వేకోడూరులో రెండో సారి అవకాశం కల్పించారు.

ఓబులవారిపల్లె: మండలంలోని పలువురు మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారని ఆ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు గోశాలదేవి తెలిపారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హరికృష్ణ రెడ్డి, జిల్లా నాయకుడు శాంత య్య ఆధ్వర్యంలో వారిని చేర్చుకున్నట్లు తెలిపారు. జిల్లా నాయకులు అంకిపల్లి చంగయ్య, ఉప్పుటూరు బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు స్వేచ్ఛగా వినియోగించుకోండి

చిన్నమండెం, ఏప్రిల్ 2: ప్రతి పౌరుడు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎస్‌ఐ రమేశ్‌బాబు పిలుపునిచ్చారు. మంగళవారం సాయంత్రం సీఆర్‌పీఎఫ్ బలగాలు మండల కేంద్రంలో కవాతు నిర్వహించారు. ఎవరైనా అల్లర్లు చేసిన ఓటర్లను బెదిరించినట్లు తమ దృష్టికి తీసుకువస్తే కఠిన చర్యలు చేపడతామని హెచ్చరించారు.

'పింఛన్ల సొమ్మును పక్కదారి పట్టించారు'


మాట్లాడుతున్న పట్టణ టీడీపీ నేతలు

-రాయచోటిటౌన్, ఏప్రిల్2: పింఛన్ల సొమ్మును పక్కదారి పట్టించిన జగన్‌రెడ్డి తన తప్పును కప్పిపుచ్చుకునేందుకు చంద్రబాబుపై నిందలు మోపుతున్నాడని రాయచోటి మున్సిపాలిటీ మాజీ కోఆప్షన్ సభ్యుడు సలావుద్దీన్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చెన్నూరు అన్వర్ బాషా, పారిశ్రామికవేత్తలు కోడి శ్రీనివాసులరెడ్డి, జాఫర్‌అలీఖాన్, సీనియర్ మైనార్టీ నేత గోల్డ్ అల్లాబకష్, ఎంహెచ్‌పీఎస్ నాయకులు సగీర్ డిమాండ్ చేశారు. మంగళవారం వారు రాయచోటి పట్టణంలోని ఎస్ఎన్‌కాలనీ టీడీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. వృద్దులు, వితంతువులు, వికలాంగులకు ఇవ్వాల్సిన సొమ్ము రూ.13 వేల కోట్లు మార్చి 16 నుంచి 30 తేదీ మధ్య ఎన్నికల కోడ్‌కు విరుద్ధంగా ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి సొంత కాంట్రాక్టర్లకు దోచిపెట్టాడని ఆరోపించారు. పింఛన్లను సకాలంలో ఇండ్ల వద్దకే పంపిణీ చేయకపోతే సీఎస్ జవహర్‌రెడ్డితో పాటు సెర్ప్ సీఈవో మురళీధర్‌రెడ్డి, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిలపై ఎన్నికల కమిషన్ తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.. ముఖ్యమంత్రి జగన్ తన దుర్మార్గాన్ని కప్పిపుచ్చుకోవడానికి ఎన్నికల కమిషన్‌పైన, నిమ్మగడ్డ రమేశ్‌కుమార్‌పైన, తెలుగుదేశం పార్టీపైన దుష్ప్రచారం చేయిస్తున్నాడని ఆరోపించారు. వలంటీర్లను వైసీపీ కార్యక్రమాలకు వాడుకుంటూ ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించే విధంగా చేసి వందల మందిని సస్పెన్షన్‌కు గురిచేయడమే కాకుండా వారిపై క్రిమినల్ కేసులు నమోదు అయ్యేందుకు ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి కారకుడయ్యాడని ఆరోపించారు.. వైసీపీ కార్యక్రమాల్లో పాల్గొనకుండా ప్రజాసేవకు మాత్రమే అంకితమయ్యే వలంటీర్లను రాబోయే తెలుగుదేశం ప్రభుత్వం తిరిగి యథావిధిగా కొనసాగిస్తుందని చంద్రబాబు హామీ ఇచ్చారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డితో పాటు సెర్ప్ సీఈవో మురళీధర్‌రెడ్డి సచివాలయ సిబ్బంది ద్వారా పింఛన్లను ఇంటి వద్దకే వెళ్లి లబ్ధిదారులకు అందజేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

జిల్లా కలెక్టర్ లక్ష్మీశపై కేంద్ర ఎన్నికల సంఘం బదిలీ వేటు వేసింది. విధుల్లో చేరిన రెండు నెలలకే అవమానకరమైన రీతిలో బదిలీకి గురి కావడంతో పాటు ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకూ ఎన్నికలకు సంబంధించిన విధులు, బాధ్యతలు అప్పగించవద్దని ఈసీ ఆదేశించడం గమనార్హం.

- తిరుపతి, ఆంధ్రజ్యోతి



తిరుపతి కలెక్టర్ లక్ష్మీశపై ఈసీ బదిలీ వేటు

జిల్లాలో మరికొందరిపైనా చర్యలు?

ప్రస్తుతానికి జిల్లా ఎన్నికల అధికారి హోదాలో వున్న కలెక్టర్ లక్ష్మీశ బదిలీ వేటుకు గురి కాగా తదుపరి జిల్లాలో మరికొందరు అధికారులపైనా చర్యలు తీసుకునే అవకాశముందని సమాచారం. ముఖ్యంగా చంద్రగిరి, శ్రీకాళహస్తి నియోజకవర్గాలకు చెందిన కీలక అధికారుల తీరు పట్ల ప్రతిపక్ష పార్టీల నాయకులు అపనమ్మకాన్ని వ్యక్తం చేస్తున్నారు. వారి తీరుపై ఆధారాలతో ఇప్పటికే ఈసీకి ఫిర్యాదు చేశారు. అలాగే మండల, డివిజన్ స్థాయి కార్యాలయాల్లో పలువురు అధికారులు, ఉద్యోగులు అధికార పార్టీకి అనుకూలంగా ఏకపక్షంగా పనిచేస్తున్నారనే ఆరోపణలున్నాయి. చాలావరకూ ఆధారాలు జతచేసి మరీ టీడీపీ నేతలు ఈసీకి ఫిర్యాదు చేస్తున్నారు. ఆ క్రమంలో రానున్న కొద్ది రోజుల్లో మరికొందరిని కూడా ఎన్నికల విధుల నుంచీ తప్పించే అవకాశముంది.

ఎమ్మెల్యేని ఇంటికెళ్ళి కలిసి....

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గత జనవరి ఆఖర్లో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల విధులు నిర్వహించే జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులంతా బదిలీ అయిన సంగతి తెలిసిందే. ఆ క్రమంలో హౌసింగ్ కార్పొరేషన్ ఎండీగా పనిచేస్తుండిన లక్ష్మీశ కలెక్టర్‌గా నియమితులయ్యారు. ఎన్నికల నేపథ్యంలో వచ్చినందున జిల్లా ఎన్నికల అధికారిగా నిష్పక్షపాతంగా వ్యవహరిస్తానని ప్రజలకు, రాజకీయ పార్టీల నేతలకు నమ్మకం కలిగించే విధంగా ఆయన నడుచుకోవాల్సి వుండింది. కానీ గత జనవరి 31వ తేదీన బాధ్యతలు చేపట్టగా అదే రోజు తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి ఇంటికి వెళ్ళి కలిశారు. ఆ సందర్భంగా శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేశారు. అది తిరుపతిలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా దుమారం రేపింది. టీడీపీతో పాటు ప్రతిపక్ష పార్టీల నాయకులంతా మీడియా సమావేశాలు పెట్టి మరీ ఆయన తీరుపై విమర్శలు, ఆరోపణలు చేశారు. జిల్లాలో నిష్పాక్షికంగా ఎన్నికలు నిర్వహిస్తారని కలెక్టర్‌పై తమకు నమ్మకం లేదంటూ ప్రకటించారు.ఎన్నికల కమిషన్‌కు సైతం ఫిర్యాదులు చేశారు. దీంతో ఆయన జిల్లాలో తొలి అడుగే వివాదాస్పదమైంది.

చంద్రగిరి టీడీపీ నేతల ఫిర్యాదులపై ఈసీని తప్పుదోవ పట్టించే ప్రయత్నం

చంద్రగిరి నియోజకవర్గంలో టీడీపీ నేతలు అనేక అంశాలపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు.ఈ ఆర్వో కార్యాలయంలో పలువురు అధికారులు, సిబ్బంది అధికార పార్టీ ఎమ్మెల్యేకి అనుకూలంగా పనిచేస్తున్నారనే అంశంపై ప్రధానంగా ఫిర్యాదులు చేశారు. వీటిపై కలెక్టర్‌ను ఈసీ వివరణ కోరగా ఫిర్యాదుల్లో స్పష్టత లేదని ఆయన ఈసీకి సమాధానం ఇచ్చినట్టు సమాచారం.అయితే తాము చేసిన ఫిర్యాదులకు సంబంధించి టీడీపీ నేతలు ఆధారాలను కూడా ఈసీకి సమర్పించి వుండడంతో కలెక్టర్ పనితీరుపై ఈసీ అసంతృప్తికి లోనైనట్టు తెలిసింది.

వైసీపీ ప్రచార సామగ్రి ఉదంతంలో నిర్లక్ష్యం

రేణిగుంట శివార్లలో గత నెల 26వ తేదీన నాలుగు గోదాముల్లో రూ. కోట్ల విలువైన వైసీపీ ప్రచార సామగ్రి పట్టుబడిన సంగతి తెలిసిందే. దీనిపై తొలుత రేణిగుంట టీడీపీ నేతలు గోదాముల వద్ద ఆందోళనకు దిగారు. తర్వాత చంద్రగిరి టీడీపీ నేతలు గోదాముల వద్దే రాత్రంతా కాపలా కాశారు. ఆపై శ్రీకాళహస్తి టీడీపీ నేతలు రంగంలోకి దిగారు. వారూ గోదాముల వద్ద ఆందోళన చేపట్టారు. తిరుపతి టీడీపీ నేతలు కలెక్టర్‌ను కలసి ఫిర్యాదు చేశారు. గోదాముల్లో నేరుగా పార్టీకి సంబంధించిన ప్రచార సామగ్రిపై ఎవరికీ పెద్దగా అభ్యంతరాల్లేవు. కానీ కొన్ని గోదాముల్లో ఒకరిద్దరు వైసీపీ నాయకుల వ్యక్తిగత ప్రచారానికి సంబంధించిన సామగ్రి, అలాగే ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే సామగ్రి పట్టుబడ్డాయి. వాటిపై పేర్లు, ఫొటోలు కూడా స్పష్టంగా కన్పిస్తున్నా అధికారులు అత్యంత ఉదాసీనంగా వ్యవహరించారు. రేణిగుంట మండల అధికారుల నుంచీ శ్రీకాళహస్తి రిటర్నింగ్ అధికారి దాకా, అలాగే జిల్లా స్థాయిలో కలెక్టర్, ఎస్పీలు కూడా బాధ్యతగా స్పందించలేదు. నాలుగు రోజుల పాటు వివాదం కొనసాగినా కలెక్టర్ గానీ, ఎస్పీ గానీ గోదాములను పరిశీలించకపోవడం విమర్శలకు దారి తీసింది. ఓటర్లను ప్రలోభపెట్టే సామగ్రి దొరికినపుడు లోతుగా విచారణ జరపడం అటుంచి ఆధారాలు దొరికిన మేరకైనా బాధ్యులకు నోటీసులు జారీ చేయడం, వారిపై చర్యలకు ఉపక్రమించకపోవడం అందరిలో అనుమానాలు రేకెత్తించింది. చివరికి మీడియా ద్వారా కూడా జిల్లా అధికారులు ప్రజలకు స్పష్టమైన సమాచారం, సమాధానం ఇవ్వలేదు. ఇతర జిల్లాల్లో ఇలాంటి వస్తువులు పట్టుబడినప్పుడు వాటిని కోర్టులకు స్వాధీన పరిచి, కోర్టుల అనుమతితో వాటిని రిలీజ్ చేయడం జరుగుతోంది. అయితే రేణిగుంట ఉదంతంలో జిల్లా అధికారులు ఆ పద్ధతి పాటించకుండా బిల్లులు చూపించారని చెప్పి నేరుగా సామగ్రిని విడుదల చేయడం విమర్శలకు దారి తీసింది. ఈ వ్యవహారంపై స్థానిక టీడీపీ నేతలతో పాటు విజయవాడలో వివిధ రాజకీయ పార్టీల ముఖ్యనేతలు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారిని కలసి ఫిర్యాదు చేశారు. వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకున్న ఎన్నికల కమిషన్ కలెక్టర్ లక్ష్మీశ తీరు సక్రమంగా, పారదర్శకంగా లేదని భావించి బదిలీ వేటు వేసింది.

జిల్లా పరువు తీస్తున్న అధికారులు

నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, నిజాయితీగా పనిచేయాల్సిన అఖిల భారత సర్వీసులకు చెందిన అధికారులు తాము తప్పటడుగులు వేయడంతో పాటు ఏకంగా జిల్లా పరువు కూడా తీస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా 2020-21లో ఉమ్మడి చిత్తూరు జిల్లావ్యాప్తంగా అరాచక పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. అధికార పార్టీ నేతలు, శ్రేణులు పలుచోట్ల రెచ్చిపోయి ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేశారు. అప్పటి జిల్లా కలెక్టర్, తిరుపతి అర్బన్ ఎస్పీ, పలమనేరు డీఎస్పీ, పుంగనూరు, శ్రీకాళహస్తి సీఐలు తమ పరిధిలో జరిగిన ఈ ఉల్లంఘనలకు అడ్డుకట్ట వేయడంలో విఫలమయ్యారు. దీంతో 2021 జనవరి 27న రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ అప్పటి కలెక్టర్ నారాయణ భరత్ గుప్తా, తిరుపతి అర్బన్ ఎస్పీ ఆవుల రమేష్‌రెడ్డిలతో పాటు పలమనేరు డీఎస్పీ, పుంగనూరు, శ్రీకాళహస్తి సీఐలపై బదిలీ వేటు వేశారు. ఈ పరిణామంతో జిల్లా ప్రతిష్ఠ దెబ్బతింది. అదే ఏడాది జరిగిన తిరుపతి లోక్‌సభ ఉప ఎన్నికల్లో నకిలీ ఓటరు కార్డులతో దేశవ్యాప్తంగా జిల్లా పరువు పోయిన సంగతీ తెలియంది కాదు. ఆ ఎన్నికల్లో దారుణమైన తప్పిదాలకు బాధ్యులుగా మారడంతో అప్పటి తిరుపతి మున్సిపల్ కమిషనర్‌గా పనిచేసి తదుపరి అన్నమయ్య జిల్లా కలెక్టర్‌గా వుండిన గిరీశపై ఈ ఏడాది జనవరి 19న ఈసీ సస్పెన్షన్ వేటు వేసింది. ఆ క్రమంలో తిరుపతి డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ చంద్రమౌళీశ్వరరెడ్డి సహా ఇద్దరు సీఐలు, కిందిస్థాయి సిబ్బంది కూడా సస్పెండయ్యారు. ఈ రెండు ఘటనలతో జిల్లా ప్రతిష్ఠ దెబ్బతిందని ప్రజానీకం బాధపడుతున్న తరుణంలో తాజాగా కలెక్టర్ లక్ష్మీశ సస్పెన్షన్ జిల్లా పరువు మరోసారి గంగలో కలిసినట్టయింది. ఐఏఎస్ కెరీర్‌లో తొలిసారి జిల్లా కలెక్టర్‌గా నియమితులైన లక్ష్మీశ 60 రోజుల స్వల్ప వ్యవధిలోనే ఈసీ కన్నెరకు గురై బదిలీ కావడం, ఎన్నికల ప్రక్రియ ముగిసే దాకా ఎన్నికలకు సంబంధించిన విధులు, బాధ్యతలు అప్పగించవద్దని ఈసీ ఆదేశించే పరిస్థితి రావడం జిల్లా అధికార, ఉద్యోగ వర్గాల్లో చర్చనీయాంశమైంది. మూడేళ్ళ వ్యవధిలో మూడు పర్యాయాలు జిల్లా వేదికగా జరిగిన ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలకు సంబంధించి కీలక అధికారులు ఎన్నికల కమిషన్ చర్యలకు గురి కావడం మాత్రం నిస్సందేహంగా జిల్లా ప్రతిష్ఠను మసకబారేలా చేసింది. కాగా ఆయన స్థానంలో ఇంఛార్జి కలెక్టర్‌గా జేసీ ధ్యానచంద్ర బాధ్యతలు చేపట్టారు.

బాబోయ్!

చిత్తూరులో 42.9 డిగ్రీలు



గంగాధరనెల్లూరు మండలం 100గొల్ల పల్లె జైన్‌ఫ్యాక్టరీ వద్ద నిర్మానుష్యంగా మారిన జాతీయ రహదారి



ఎండకు ఉపశమనంగా..

చిత్తూరు కలెక్టరేట్/ గంగాధరనెల్లూరు, ఏప్రిల్ 2: ఎండలు మండుతున్నాయి. రోజు రోజుకూ ఉష్ణోగ్రత పెరుగుతుండటంతో పలు మండలాల్లో 40 డిగ్రీలకు మించి నమోదవుతున్నాయి. మంగళవారం ఎండ తీవ్రతకు భయపడి ప్రజలు రోడ్డుమీదకు రాలేకపోయారు. అత్యధికంగా చిత్తూరులో 42.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. మండలాల వారీగా. గుడుపల్లె, విజయపురం, నగరిలో 42.4 డిగ్రీల చొప్పున, ఎస్ఆర్‌పురంలో 42.3, తవణంపల్లెలో 42.2, నిండ్రలో 41.7, గుడిపాల, పుంగనూరులో 41.1 చొప్పున, పాలసముద్రంలో 40.5, చౌడేపల్లె, యాదమరి, రొంపిచెర్లలో 39.9 వంతున, బంగారుపాళ్యం, శాంతిపురంలో 39.8, వెదురుకుప్పంలో 39.6, కుప్పం, గంగవరం, సోమల, సదుం, వి.కోటలో 39.4 చొప్పున, పెద్ద పంజాణిలో 39.3, కార్వేటినగరంలో 39.2, జీడీ నెల్లూరులో 39, బైరెడ్డిపల్లెలో 38.5, పెనుమూరులో 38.4, పలమనేరులో 37.8, రామకుప్పం, పూతలపట్టులో 37.7, పులిచెర్లలో 37.6, ఐరాలలో 37.5 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ ఎండల తీవ్రతతో ప్రధాన రహదారులు నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఉదయం 11 గంటలు దాటాక కొందరు డ్రైవర్లు వాహనాలను రోడ్డుపక్కన పెట్టేసి చెట్లకింద సేదతీరుతున్నారు.

స్నానం కోసం వెళ్లి..

● చెరువులో పడి ఇద్దరు విద్యార్థుల మృతి



ఆకాష్, సంతోష్ మృతదేహాలు

చిత్తూరు రూరల్, ఏప్రిల్ 2: చెరువులో స్నానం కోసం వెళ్లిన ఇద్దరు విద్యార్థులు మృత్యువాత పడిన సంఘటన చిత్తూరు రూరల్ మండలం పచ్చనపల్లి గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. పచ్చనపల్లి హరిజనవాడకు చెందిన కుప్పయ్య కుమారుడు ఆకాష్ 10వ తరగతి, త్యాగరాజులు కొడుకు సంతోష్ 9వ తరగతి, మరో పిల్లవాడితో కలిసి ఆవులు మేపేందుకు వెళ్లారు. ఎండకు తట్టుకోలేక స్నానం చేద్దామని ఆకాష్, సంతోష్ చెరువులో దిగి ఆడుకుంటుండగా, వారితో వచ్చిన పిల్లవాడు టాయిలెట్‌కు అని వెళ్లాడు. అతడు తిరిగి వచ్చే సరికి ఆ ఇద్దరు విద్యార్థులు కనపడలేదు. రాళ్లు వేసినా బయటకు రాలేదని ఆ చెరువులోనే చేపలు పట్టేందుకు వచ్చిన వ్యక్తికి ఆ పిల్లవాడు చెప్పాడు. దీంతో అతడు చెరువులోకి దూకి వెతుకుతుండగా సంతోష్ ప్రాణాలతో దొరికాడు. అతడికి ఫస్ట్ ఎయిడ్ చేసి చిత్తూరు ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ సంతోష్ మృతి చెందాడు. ఎంత వెతికినా ఆకాష్ ఆచూకీ లభ్యం కాకపోవడంతో గ్రామస్తులకు సమాచారం ఇచ్చి చెరువులో వెతికించగా, చెరువు లోపల బురదలో ఇరుక్కుపోయి కనపడ్డాడని గ్రామస్తులు తెలిపారు. అప్పటికే ఆకాష్ మృతి చెంది ఉన్నాడని తెలిపారు. ఇద్దరు విద్యార్థుల మృతితో పచ్చపనల్లి గ్రామంలో విషాదం నెలకొంది.

జడ్పీ మాజీ సీఈవోపై విచారణాధికారిగా జేసీ

చిత్తూరు రూరల్, ఏప్రిల్ 2: జడ్పీ మాజీ సీఈవో ప్రభాకర్‌రెడ్డిపై విచారణకు ప్రభుత్వం ఆదేశించిన విషయం తెలిసిందే. విచారణ అధికారిగా పంచాయతీరాజ్ రాష్ట్ర స్థాయి అధికారిని నియమిస్తారని అనుకున్నారు. అయితే కలెక్టర్ షన్మోహన్ విచారణ అధికారిగా చిత్తూరు జేసీ శ్రీనివాసులు పేరును ప్రతిపాదించినట్లు తెలిసింది. నేడో, రేపో ఆదేశాలు వచ్చే అవకాశాలు ఉన్నాయి. గతంలో కూడా ఇతడిపై లోకాయుక్తలో వచ్చిన ఫిర్యాదులు, విచారణపై నివేదికలను కూడా జేసీ శ్రీనివాసులు పంపించారు. ఇదిలా ఉండగా జిల్లాలో, జడ్పీ పరిధిలో సుదీర్ఘకాలం పనిచేయడం, అధికార పార్టీ నేతల అండదండలు ఉండటంతో ప్రభాకర్‌రెడ్డి ఎన్నికల్లో ప్రభావితం చేసే అవకాశం ఉందని శాసన మండలి మాజీ ఛైర్మన్ షరీఫ్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, ఇతర టీడీపీ నాయకులు కూడా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. దీంతో ఎట్టకేలకు మాజీ సీఈవో ప్రభాకర్‌రెడ్డిపై ప్రభుత్వం విచారణకు ఆదేశించింది.

251 మందికి స్పాట్ మినహాయింపు

చిత్తూరు (సెంట్రల్), ఏప్రిల్ 2: అనారోగ్య సమస్యలతో స్పాట్‌కు వచ్చిన 251 మంది టీచర్లకు మినహాయింపు ఇచ్చినట్లు డీఈవో దేవరాజు ఒక ప్రకటనలో వివరణ ఇచ్చారు. స్పాట్‌కు వచ్చిన టీచర్లు కేవలం ఫేషియల్ అటెండెన్స్ కోసం సెల్‌ఫోన్లు ఉపయోగిస్తున్నారని, ఆ తర్వాత సాయంత్రం 5 గంటల వరకు వినియోగించలేదని వివరణ ఇచ్చారు.

త్వరలో ముగ్గురు ఎన్నికల పరిశీలకుల రాక

చిత్తూరు కలెక్టరేట్, ఏప్రిల్ 2: చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గానికి త్వరలో ముగ్గురు పరిశీలకులు రానున్నారని ఆర్వో, జేసీ శ్రీనివాసులు తెలిపారు. ఎన్నికల ప్రచార, ఇతరత్రా వ్యవహారాల పరిశీలనకు వారు ఎప్పుడైనా, ఎక్కడైనా పర్యటించే అవకాశం ఉందన్నారు. కలెక్టరేట్‌లో మంగళవారం చిత్తూరు నియోజకవర్గ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జేసీ సమావేశమయ్యారు. ఈ నెల 18న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైనప్పటి నుంచి ప్రచార ఖర్చులను అభ్యర్థుల ఖర్చుగా నమోదు చేస్తామన్నారు. అసెంబ్లీ అభ్యర్థి రూ.40 లక్షల వరకు ఖర్చు చేసేందుకు అనుమతులు ఉన్నాయన్నారు. ప్రచారాలకు అనుమతి తప్పనిసరన్నారు. సింగిల్‌విండో విధానం ద్వారా ప్రాధాన్యం మేరకు అనుమతులు ఇవ్వనున్నట్లు చెప్పారు. ఎన్నికలకు సంబంధించి సందేహాలుంటే ఆర్వోతో పాటు నలుగురు ఏఆర్వోల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నుంచి అభ్యర్థి గురజాల జగన్మోహన్, రాజసింహులు, సురేంద్రకుమార్, వైసీపీ నుంచి అభ్యర్థి విజయానందరెడ్డి, ప్రతాప్, ఉదయ్ కుమార్, కాంగ్రెస్ తరపున లోకేష్, బీఎస్పీ నుంచి భాస్కర్, వివిధ రాజకీయ పార్టీల నేతలు పాల్గొన్నారు.

రాజకీయ ప్రకటనలను పరిశీలించండి

వివిధ టీవీ ఛానళ్లలో ప్రసారమయ్యే రాజకీయ పార్టీల ప్రకటనలు, సమావేశాలు, ర్యాలీలను క్షుణ్ణంగా పరిశీలించి వాటికి అనుమతి పొందారో లేదో నిశితంగా పరిశీలించి నివేదికలు ఇవ్వాలని జేసీ శ్రీనివాసులు సూచించారు. కలెక్టరేట్‌లోని స్పందన హాలులో ఏర్పాటు చేసిన ఎంసీఎంసీ కేంద్రాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. టీవీ ఛానల్స్‌లో ప్రసారం చేసే ప్రకటనల కోసం అభ్యర్థులు లేదా వారి పార్టీ అధిష్ఠానం జిల్లా ఎంసీఎంసీ కమిటీ ఆమోదం పొందాలన్నారు. కమిటీ నోడల్ అధికారి నాగేశ్వరరావు, అసిస్టెంట్ అధికారి మోహన్‌బాబు, డీడీ పద్మజ తదితరులు పాల్గొన్నారు.

గడ్డి వాహనం దగ్ధం



పుంగనూరు, ఏప్రిల్2: గడ్డితో సహా వాహనం దగ్ధమైంది. పుంగనూరు అగ్నిమాపక అధికారి సుబ్బరాజు కథనం మేర కు.. మంగళవారం పలమనేరు నుంచి ఓ వాహనంలో అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంలోని పురాండ్లపల్లెకు గడ్డి తరలిస్తున్నారు. పురాండ్లపల్లె సమీపంలో విద్యుత్ లైన్లకు గడ్డి తగలడంతో షార్ట్ సర్క్యూట్ జరిగి నిప్పు రవ్వలు ఎగసి గడ్డిపై పడ్డాయి. దీంతో గడ్డికి మంటలు అంటుకుని కాలిపోయింది. రైతులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. వారు వచ్చి మంటలు అదుపు చేసేలోగా గడ్డి, అశోక్‌లేల్యాండ్ వాహనం కాలిపోయాయి. రూ.3లక్షల ఆస్తి నష్టం సంభవించి ఉంటుంది.

బాలికపై అత్యాచారయత్నం

● ఇద్దరు యువకులపై ఫోక్సో కేసులు
● నిందితుల్లో ఒకరు ఆత్మహత్యాయత్నం

రామకుప్పం, ఏప్రిల్ 2: రామకుప్పం మండలంలోని ఓ గ్రామంలో బాలికపై అత్యాచారయత్నానికి పాల్పడిన ఇద్దరు యువకులపై ఫోక్సో కేసు నమోదైంది. నిందితుల్లో ఒకడు ఆత్మహత్యకు యత్నించగా, ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన ప్రకారం.. తమిళనాడుకు చెందిన ఓ బాలిక మండలంలోని తన పిన్ని వద్ద ఉంటూ చదువుకుంటోంది. సోమవారం సాయంత్రం పొరుగు గ్రామంలోని దుకాణంలో తన తమ్ముడికి బిస్కెట్లు తీసుకురావడానికి వెళ్లింది. తిరిగి వస్తుండగా శేఖర్(20), ధనశేఖర్(20) అనే యువకులు గ్రామ పొలిమేర్లలో ఆమెపై అత్యాచారానికి యత్నించారు. ఆమె కేకలు వేయడంతో వారు పారిపోయారు. ఈ విషయాన్ని బాలిక కుటుంబసభ్యులకు తెలిపింది. ఈ విషయం కాస్త చుట్టుపక్కల గ్రామాలకు చేరడంతో అవమానంతోనో లేదా భయంతోనో ధనశేఖర్ సోమవారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. అపస్మారక స్థితిలో ఉన్న అతడిని కుప్పం పీఈఎస్ ఆస్పత్రికి తరలించారు. అతడి పరిస్థితి విషమంగా ఉన్నట్టు స్థానికులు తెలిపారు. బాలిక పిన్నమ్మ ఫిర్యాదు మేరకు శేఖర్, ధనశేఖర్‌పై పోలీసులు ఫోక్సో కేసులు నమోదు చేశారు. ధనశేఖర్ ఆత్మహత్యకు యత్నించడంపై తమకు ఎటువంటి సమాచారం లేదని పోలీసులు తెలిపారు.

సారా విక్రేతకు 20 నెలల జైలుశిక్ష

● రూ.2 లక్షల జరిమానా

నగరి ఏప్రిల్ 2: నగరి పట్టణ పరిధిలోని సత్రవాడ దళితవాడకు చెందిన చిన్నతంబికి సారా విక్రయం కేసులో 20 నెలల జైలుశిక్ష, రూ.2 లక్షల జరిమానా విధిస్తూ మంగళవారం మేజిస్ట్రేట్ విష్ణువర్మ తీర్పు చెప్పినట్లు ఎస్ఈబీ సీఐ మాధవి తెలిపారు. 2020లో 20 లీటర్ల సారాతో పట్టుబడిన కేసులో ఈ శిక్ష పడిందన్నారు.

కాంట్రాక్టర్లకు రూ.13వేల కోట్లు పంచారు

పింఛన్లకు డబ్బులు లేవా జగనా? ● టీడీపీ నేతల ప్రశ్న
● ఇళ్ల వద్దకు పెన్షన్ పంపిణీ చేయకపోతే నిరసనలు చేస్తాం



జేసీకి వినతిపత్రం ఇస్తున్న టీడీపీ నేతలు

చిత్తూరు కలెక్టరేట్, ఏప్రిల్ 2: సొంత పార్టీ కాంట్రాకర్లకు దొడ్డిదారిన రూ.13వేల కోట్లు చెల్లించిన జగన్‌రెడ్డి ప్రభుత్వం వద్ద పెన్షన్ల పంపిణీకి నిజంగా డబ్బులు లేవా? అంటూ టీడీపీ నాయకులు ప్రశ్నించారు. ఎండల్లో వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులను సచివాలయాలకు వెళ్లి పెన్షన్ తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించడం దుర్మార్గమన్నారు. వలంటీర్ల స్థానంలో ప్రభుత్వ సిబ్బంది ద్వారా ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు నేరుగా పెన్షన్లు అందించే చర్యలు చేపట్టాలని కోరారు. లేకుంటే కలెక్టరేట్, మున్సిపాలిటీ, తహసీల్దారు కార్యాలయాల ఎదుట నిరసన కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. ఈమేరకు వీరు మంగళవారం కలెక్టరేట్‌లో జేసీ శ్రీనివాసులును కలిసి వినతిపత్రాన్ని అందించారు. ఈ వ్యవహారంపై కలెక్టర్ల నుంచి ప్రభుత్వం ఫీడ్‌బ్యాక్ తీసుకుంటోందని, త్వరలో ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోనుందని జేసీ వెల్లడించారు. అనంతరం కలెక్టరేట్ వెలుపల వీరు మీడియాతో మాట్లాడారు. జేసీని కలిసిన వారిలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, జిల్లా పార్టీ అధ్యక్షుడు సీఆర్ రాజన్, ప్రధాన కార్యదర్శి కోదండయాదవ్, సురేంద్రకుమార్, రాజశేఖర్ ఉన్నారు.

జాతరలో గొర్రె పొట్టేళ్ల సంత



పుంగనూరులో జరిగిన గొర్రెపొట్టేళ్ల సంత

పుంగనూరు రూరల్, ఏప్రిల్ 2: సుగుటూరు గంగమ్మ జాతర సందర్భంగా మంగళవారం పుంగనూరు ఆర్టీసీ డిపో సమీపంలోని తోపుమఠం వద్ద గొర్రెపొట్టేళ్ల సంత నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి గొర్రెపొట్టేళ్లతో రైతులు, వ్యాపారులు, కొనుగోలుదారులు భారీగా తరలి వచ్చి కొనుగోళ్లు చేశారు. సంతలో రూ.10వేలు నుంచి రూ.55వేలు విలువ చేసే పొట్టేళ్ల వ్యాపారం సాగింది. జాతరలో అమ్మవారికి మొక్కులు చెల్లించుకునేందుకు జంతుబలుల కోసం పుంగనూరు పరిసర ప్రాంతాలకు చెందిన వారు భారీసంఖ్యలో గొర్రెపొట్టేళ్లు, కోళ్ల కొనుగోలు చేశారు.

ఎటు చూసినా జనమే

జాతర సందర్భంగా పుంగనూరులో ఎటు చూసినా జన సందడి కనిపించింది. బజారువీధిలో చలువపందిళ్లు వేయగా, పలుచోట్ల వ్యాపారులు, దాతలు అన్నదానాలు, అంబలి, మజ్జిగ, తాగునీరు, పానకాలు భక్తులకు అందజేశారు. మున్సిపల్ కమిషనర్ నరసింహప్రసాద్ రెడ్డి పారిశుధ్య పనులు, తాగునీటి ఏర్పాట్లు చేయగా వైద్యసిబ్బంది హెల్త్‌క్యాంపులు నిర్వహించారు. బుధవారం గంగమ్మకు గెరిగెలతో మొక్కులు తీర్చుకోవడానికి పోలీస్‌స్టేషన్, పాతబస్టాండ్, ఇందిరాసర్కిల్ వద్ద కుండలు, వేప, మామిడి ఆకులు, దవణం, పూలు తదితర వస్తువులు అమ్మకాలకు సిద్ధం గా పెట్టుకున్నారు.





గెరిగెలతో మారెమ్మకు మొక్కులు

సుగుటూరు గంగమ్మ సోదరీమణి, పుంగనూరులోని ప్రైవేటు బస్టాండ్ వద్దనున్న విరూపాక్షిమారెమ్మకు మంగళవారం గెరిగెలతో భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. పానకం, మజ్జిగ కుండలకు పూలు, వేపాకుతో గెరిగెలు అలంకరణలతో ఇళ్ల నుంచి మారెమ్మ ఆలయం వరకు తలపై పెట్టుకుని వచ్చి మొక్కులు చెల్లించి జంతుబలులు ఇచ్చారు.

పుంగనూరుకు ఏ ముఖం పెట్టుకుని సీఎం వస్తున్నారు?

● ఎస్పీ బదిలీతోనైనా అధికారులు నిష్పక్షపాతంగా పని చేయాలన్న యాదవ్

పుంగనూరు, ఏప్రిల్ 2: పుంగనూరు నియోజకవర్గంలో అరాచకాలు, దౌర్జన్యాలు, అక్రమకేసులతో ప్రజలు, ప్రతిపక్షాలను వేధిస్తున్న మంత్రి పెద్దిరెడ్డికి మద్దతుగా ఓట్లు వేయాలని సీఎం జగన్మోహన్‌రెడ్డి ఏ ముఖం పెట్టుకుని వస్తున్నారని బీసీవైపార్టీ అధినేత రామచంద్ర యాదవ్ మంగళవారం ప్రశ్నించారు. సీఎం వస్తున్నారని రోడ్డుకు ఇరువైపుల ఉన్న చెట్లను నరికివేయడం దారుణమన్నారు. ఎస్పీ జాషువా వైసీపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని తాను లిఖిత పూర్వకంగా కేంద్ర ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడంతో బదిలీ వేటు పడిందన్నారు. ఇప్పటికైనా అధికారులు, పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు.

ఇంకా పింఛను డబ్బులు రాలే..!

● నేడు వచ్చే అవకాశం

చిత్తూరు (సెంట్రల్), ఏప్రిల్ 2: సామాజిక పింఛన్లకు సంబంధించి మంగళవారం సాయంత్రానికి కూడా బ్యాంకులకు నగదు జమ కాలేదు. జిల్లాలో దాదాపు 15 విభాగాలకు సంబంధిచి 2.74 లక్షల మందికి సామాజిక పింఛన్లు అందజేయాలి. ఇందుకోసం ప్రతి నెలా సుమారు రూ.80 కోట్లు అవసరం. మంగళవారానికి కూడా నగదు జిల్లాకు అందలేదు. బుధవారం వచ్చే అవకాశం ఉందని అధికారులు అంటున్నారు. ఒకవేళ ఉదయం వస్తే బ్యాంకుల నుంచి డ్రా చేసుకుని పంపిణీ చేయాల్సి ఉంటుంది.

24 మంది వలంటీర్ల రాజీనామా

శాంతిపురం/పెనుమూరు, ఏప్రిల్ 2: శాంతిపురం మండలం చెంగుబల్ల పంచాయతీకి చెందిన 14 మంది.. పెనుమూరు మండలం కలవగుంట సచివాలయంలోని 10 మంది వలంటీర్లు మంగళవారం రాజీనామా చేశారు. ఈ మేరకు వారు తమ రాజీనామా లేఖను ఎంపీడీవోలు వెంకటేశ్వరరావు, మైత్రికి అందజేశారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరికి గాయాలు

మదనపల్లె టౌన్, ఏప్రిల్ 2: మదనపల్లె, కురబలకోట మండలాల్లో జరిగిన రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు గాయపడ్డారు. మదనపల్లె మండలం కురవంకకు చెందిన లక్ష్మీనారాయణ(58) బీకొత్తకోట మండలంలోని సిరికల్చర్ కేంద్రంలో ఎస్టీఏగా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం ద్విచక్రవాహనంలో విధులకు వెళుతుండగా మార్గమధ్యంలో కంటేవారిపల్లె వద్ద ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం లక్ష్మీనారాయణను ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అతడిని మదనపల్లె ప్రభుత్వాస్పత్రికి తరలించగా, పరిస్థితి విషమంగా ఉండటంతో తిరుపతికి రెఫర్ చేశారు. ఆ మేరకు అవుట్‌పోస్టు పోలీసులు ముదివేడు పోలీసు స్టేషన్‌కు సమాచారం అందించారు. బీకొత్తకోట మండలం కాండ్లమడుగుకు చెందిన వెంకటరమణారెడ్డి(82) మదనపల్లె పట్టణంలో రోడ్డు దాటుతుండగా వాటర్ క్యాన్‌లు వేసుకుని వెళుతున్న ఆటో ఢీ కొంది. దీంతో ఈ ప్రమాదంలో గాయపడిన అతడిని మదనపల్లె ప్రభుత్వాస్పత్రిలో చేర్పించారు.

పాత కక్షలతో ముగ్గురిపై దాడి

మదనపల్లె అర్బన్, ఏప్రిల్ 2: పాత కక్షల కారణంగా ముగ్గురిపై దాడి చేసి గాయపర్చిన సంఘటన మదనపల్లె మండలంలో చోటు చేసుకుంది. మంగళవారం తాలుకా పోలీసుల కథనం మేరకు మండలంలోని నారమాకులతాండకు చెందిన మంగే నాయక్, దొరస్వామినాయక్, సంతోష్‌నాయక్‌లపై వలసపల్లె పంచాయతీకి చెందిన శివనాయక్ తన అనుచరులతో కలిసి వచ్చి కర్రలతో దాడి చేసి గాయపర్చారు. గాయపడినవారిని స్థానికులు మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. తాలుకా సీఐ శేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

విలువైన ఆస్తి కాజేయాలని దంపతులపై దాడి, హత్యాయత్నం

కురబలకోట, ఏప్రిల్ 2: విలువైన ఆస్తి కాజేయాలని దంపతులపై దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డ సంఘటన మండలంలో జరిగింది. దీనికి సంబంధించి బాధితుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. మండలంలోని నందిరెడ్డిగారిపల్లె ఎర్రజేనువారిపల్లెకు చెందిన అమరనాథరెడ్డి అతని భార్య రెడ్డెమ్మలకు జాతీయ రహదారికి కూత వేటు దూరంలో విలువైన భూమి ఉంది. ఈ భూమిపై కన్నేసిన స్థానికంగా ఉండే ఓ రౌడీ గ్యాంగ్ స్థానికంగా వారి ప్రత్యర్థులను లొంగదీసుకుని కొంత నగదును ముట్టజెప్పి వారి వద్ద నుంచి అగ్రిమెంట్ రాసుకున్నారు. దీంతో పాటుగా దంపతుల భూమిని కాజేయడానికి పథకం పన్ని పలుమార్లు బెదిరింపులకు పాల్పడ్డారు. దీనికి ససేమిరా దంపతులు అంగీకరించకపోవడంతో అర్ధరాత్రి వేళలో ఆ గ్యాంగ్ మరియు అనుచరులు, వారికి అనుకూలంగా ఉన్న ప్రత్యర్థులు ఇంట్లోకి చొరబడి దాడి చేసి తీవ్రంగా గాయరిచారు వారి పిల్లలు 100కు కాల్ చేసినా స్పందించ లేదు. దాడిలో గాయపడ్డ దంపతులను 108 వాహనం సాయంతో మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు ముదివేడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రేపు పీలేరులో ఓటరు అవగాహన ర్యాలీ

పీలేరు, ఏప్రిల్ 2: పీలేరులో ఓటు హక్కు వినియోగంపై గురువారం సిస్టమేటిక్ ఓటర్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్(స్వీప్) ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించనున్నట్లు నియోజకవర్గ ఓటరు నమోదు అధికారిణి రమ తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో ప్రజల భాగస్వామ్యం, ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించేందుకు భారీ ర్యాలీ ఏర్పాటు చేశామన్నారు. గురువారం ఉదయం 8 గంటలకు తహసీల్దారు కార్యాలయం నుంచి ర్యాలీ ప్రారంభమవుతుందని ఆమె తెలిపారు. మండలంలోని విద్యార్థి, యువజన, స్వచ్ఛంద సేవా సంఘాలు, మాజీ సైనికులు, స్వయం సహాయక సంఘాలు, ఆశా వర్కర్లు, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొంటున్న ఈ ర్యాలీలో ప్రజలు కూడా పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

ఎన్నికల నిబంధనల అమలు కోసం టోల్‌ఫ్రీ నెంబరు ఏర్పాటు

పీలేరు, ఏప్రిల్ 2: పీలేరు అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్నికల నిబంధన అమలు కోసం ప్రత్యేకంగా 18005990163 టోల్ ఫ్రీ నెంబరు ఏర్పాటు చేసినట్లు పీలేరు నియోజకవర్గ ఓటరు నమోదు అధికారిణి రమ తెలిపారు. ఓటు హక్కు పోలింగ్ కేంద్రాలతో పాటు సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన వివరాల కోసం టోల్ ఫ్రీ నెంబరు ఏర్పాటు చేసినట్లు వివరించారు. పీలేరు తహసీల్దారు కార్యాలయంలో ఇప్పటికే సహాయ కేంద్రాం ఏర్పాటు చేశామని, దానికి అదనంగా టోల్ ఫ్రీ నెంబరు కూడా ప్రజల అందుబాటులోకి తెచ్చినట్లు ఆమె తెలిపారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘించిన వారిపై కూడా ప్రజలు ఆ నెంబరుకు ఫోను చేసి ఫిర్యాదు చేయవచ్చని ఆమె తెలిపారు.

నాణ్యమైన పరిశోధనలు చేపట్టండి


సావనీర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

కురబలకోట, ఏప్రిల్ 2: మెరుగైన విద్యుత్ ఉత్పత్తికి నాణ్యమైన పరిశోధనలు చేపట్టాలని భారత్ హెవీ ఎలక్ట్రికల్ లిమిటెడ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ నల్లై మలన్ పేర్కొన్నారు. మండలంలోని అంగళ్లు సమీపంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ఈఈఈ విభాగం ఆధ్వర్యంలో జాతీయస్థాయి టెక్నికల్ సింపోజియం వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధానంగా నూతన టెక్నాలజీ విభాగంలో ఏఐ, మెషిన్‌లర్నింగ్ ట్రెండ్‌ను సృష్టిస్తోందని, ఈ టెక్నాలజీని ఎలక్ట్రికల్ రంగానికి దోహదపడేలా నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలన్నారు. ఈ రంగంలో రాణిస్తే మెరుగైన ఉద్యోగవకాశాలను సాధించవచ్చన్నారు. అనంతరం సావ నీర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ యువరాజ్, విభాగాధిపతి పవన్‌కుమార్ పాల్గొన్నారు.

ఆదరించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా

- పీలేరు నియోజకవర్గ కూటమి ఉమ్మడి అభ్యర్థి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి
- ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి


గజమాలతో నల్లారి కిశోర్ కుమార్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న ఎర్రగుంటపల్లె గ్రామస్థులు


పీలేరు సరోజినీ దేవి వీధిలో ప్రచారం చేస్తున్న నల్లారి తనూజా రెడ్డి

పీలేరు, ఏప్రిల్ 2: త్వరలో జరుగనున్న ఎన్నికల్లో తనను ఆదరిస్తే పట్టణాలతో సమానంగా గ్రామాలను అభివృద్ధి చేసి చూపిస్తానని పీలేరు నియోజకవర్గ టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ఉమ్మడి అభ్యర్థి నల్లారి కిశోర్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. పీలేరు మండలం ఎర్రగుంటపల్లె పంచాయతీలో మంగళవారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలోగ్రామీణ ప్రాంతాలు పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయని, గ్రామాల్లోని సహజ వనరులను దోచుకోవడం తప్ప అధికార పార్టీ నాయకులు అభివృద్ధి మీద దృష్టి సారించలేదని ధ్వజమెత్తారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాల్లో బెల్టు షాపులు లేకుండా చేసి గ్రామాల్లో ప్రశాంత వాతావరణం ఉండేలా చూస్తామన్నారు. ఎర్రగుంటపల్లె పంచాయతీ పరిధిలోని కోట్లు విలువజేసే ప్రభుత్వ డీకేటీ భూములను అధికార పార్టీ నాయకులు కబ్జా చేసేస్తుంటే తాను అడ్డుపడి కాపాడానని, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఆక్రమణలకు గురైన భూములను స్వాధీనం చేసుకుని పేదలకు పంచి పెడతామన్నారు. ప్రభుత్వం ప్రచార అస్త్రంగా వాడుకుంటున్న జగనన్న కాలనీల్లో మౌళిక వసతులు కూడా లేవని, అధికార పార్టీ నాయకుల అండదండలు ఉన్న వారు, అధికార పార్టీ నాయకులే పేదల ముసుగులో పెద్దఎత్తున అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. ప్రజలు ఈ అంశాలన్నింటినీ గమనించి వచ్చే ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి మార్గం సుగమం చేయాలని కోరారు. ఎర్రగుంటపల్లె పంచాయతీ పరిధిలోని బెస్తపల్లె, బసిరెడ్డిగారిపల్లె, ముదుపులవేములవారిపల్లె గ్రామాల్లో సూపర్ సిక్స్ పథకాలతో కూడిన కరపత్రాలు పంచుతూ, వాటి గురించి ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఇంటింటి ప్రచారానికి తమ గ్రామానికి వచ్చిన నల్లారి కిశోర్ కుమార్ రెడ్డికి ఎర్రగుంటపల్లె పంచాయతీ వాసులు, టీడీపీ శ్రేణులు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. భారీ గజమాలతో స్వాగతం పలికిన గ్రామస్థులు ఆయన పర్యటించిన ప్రతి గ్రామంలోనూ పెద్దఎత్తున బాణాసంచా పేలుళ్లు, డప్పులు, పూలవర్షంతో ఆయనపై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.అమరనాథరెడ్డి, ఎర్రమరెడ్డి, ప్రభాకర రాజు, లక్ష్మీకర, భాస్కరరెడ్డి, సందీప్ రెడ్డి, పరమేశ్వర రాజు, ధర్మరాజు, కప్పరం చంద్రయ్య, దినచంద్రారెడ్డి, చంద్రశేఖర రెడ్డి, రెడ్డిశేఖర, రవి, యల్లప్ప, శివా నాయక్, రామ్మూర్తి నాయక్, సాంబ నాయుడు, మునీంద్ర రెడ్డి, అశోక్, కేశవ రాజు, రఘునాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే మహిళల జీవితాల్లో కొత్త వెలుగులు

పీలేరు, ఏప్రిల్ 2: రాష్ట్రంలోని మహిళల జీవితాల్లో కొత్త వెలుగులు టీడీపీతోనే సాధ్యమని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్ కుమార్‌రెడ్డి సతీమణి నల్లారి తనూజారెడ్డి పేర్కొన్నారు. పీలేరు పట్టణంలోని సరోజినీ దేవి, లక్ష్మీపురం, అజంతా టాకీసు ప్రాంతాల్లో మంగళవారం ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో వంటింటికే పరిమితమైన మహిళలను డ్వాక్రా సంఘాల ద్వారా అన్ని రంగాల్లో ముందంజ వేయించిన ఘనత చంద్రబాబు నాయుడిదేనన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో మహిళాభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. మహిళలను మరోమారు అభివృద్ధిలో నడపాలన్న లక్ష్యంతో చంద్రబాబు నాయుడు 'మహాశక్తి' పథకం తీసుకు వచ్చారన్నారు. కూటమి అభ్యర్థులకు ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు అనేక అసత్య ప్రచారాలు చేస్తున్నారని, వాటిని నమ్మకుండా వచ్చే ఎన్నికల్లో కిశోర్ కుమార్ రెడ్డిని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు అమరనాథ రెడ్డి, మల్లెల రెడ్డిబాషా, జగదం శ్రీనాథరెడ్డి, నల్లారి రియాజ్, ఎన్టీఆర్ నఫీస్, అబ్బవరం అమరనాథరెడ్డి, యల్లెల రెడ్డప్పరెడ్డి, ఖాజాపీర్, సుబ్బయ్య, పిట్టా భాస్కరరెడ్డి, సాధన, పురం రెడ్డమ్మ, రెడ్డిరాణి, షమ,స్వాతి, చందన, ప్యారీ, స్వర్ణ, సుదర్శిని, లక్ష్మీకాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

జగన్ వచ్చారు..జనానికి కష్టాలు తెచ్చారు


కాండ్లమడుగు క్రాస్‌లో జాతీయ రహదారిపై వాహనాలను ఆపివేసిన పోలీసులు

బి.కొత్తకోట,ఏప్రిల్ 2: వైసీపీ అధినేత జగన్‌రెడ్డి చేపట్టిన రోడ్‌షో సామాన్య జనానికి, దూర ప్రాంత ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు తెచ్చిపెట్టింది. సోమవారం రాత్రికి జిల్లా సరిహద్దు చీకటిమానిపల్లె శివారులో విడిది చేసిన సీఎం జగన్ మంగళవారం ఉదయం 10.40కి బస్సుయాత్ర ప్రారంభించారు. ఇందులో భాగంగా చెన్నై జాతీయ రహదారిపై బి. కొత్తకోట మండల పరిధిలోకి వచ్చే తుమ్మనంగుట్ట, గోళ్లపల్లి, అమరనారాయణపురం(కాండ్లమడుగుక్రాస్)ల మీదుగా మదనపల్లె వైపునకు బస్సుయాత్ర సాగింది. కాగా ఈ బస్సుయాత్ర సామాన్య జనానికి శాపంగా మారింది. దారి పొడవునా పోలీసులు మదనపల్లె వైపు వచ్చే వాహనాలను ఆపేశారు. దీంతో గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోయింది. సీఎం కాన్వాయ్‌కు ఎదురు వెళ్లే వాహనాలను సైతం పోలీసులు అడ్డుకున్నారు. దీంతో దూరప్రాంతాలకు వెళ్లాల్సిన ప్రయాణికులు తీవ్ర అసహనం వ్యక్తం చేయడం కనిపించింది. కాండ్లమడుగు క్రాస్‌లో సీఎం వచ్చిన సయయంలో కరెంటుకోత విధించారు.

మదనపల్లె కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పవన్

మదనపల్లె అర్బన్, ఏప్రిల్ 2: మదనపల్లె నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మల్లెల పవన్‌కుమార్‌రెడ్డిని పార్టీ అధిష్ఠానం మంగళవారం ఎంపిక చేసింది. ఈయన గతంలో వైసీపీలో ప్రముఖ పాత్రను పోషించారు. పలుమార్లు మదనపల్లె ఎమ్మెల్యే టికెట్ కోసం ప్రయత్నంచేసి వైసీపీ తరపున టిక్కెల్ దక్కక భంగపడ్డారు. ఇదే తరహాలో కాంగ్రెస్ పార్టీలో మదనపల్లె నియోజకవర్గ నాయకుడు ఎస్‌రెడ్డిసాహెబ్ కాంగ్రెస్ పార్టీలో టికెట్ ఆశించిన పార్టీ అధిష్ఠానం నిరాశే ఆయనకు మిగిల్చింది.

తంబళ్లపల్లె అభ్యర్థిగా చంద్రశేఖర్ రెడ్డి

బి.కొత్తకోట, ఏప్రిల్2: రానున్న అసెంబ్లీ ఎన్నికలలో తంబళ్లపల్లె కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా ఎంఎన్ చంద్రశేఖర్‌రెడ్డిని పార్టీ అధిష్ఠానం ఎంపిక చేసింది. మంగళవారం ఇడుపులపాయలో పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విడుదల చేసిన తాజా జాబితాలో చంద్రశేఖర్ రెడ్డి పేరు చోటుచేసుకుంది. దీంతో ఆయన అభిమానులు బి కొత్తకోటలో టపాసులు పేల్చి, మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు. బి కొత్తకోట కు చెందిన ఎంఎన్ చంద్రశేఖర్ రెడ్డి 2014, 2019 అసెంబ్లీ ఎన్నికలలో వరుసగా రెండుసార్లు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసి ఓడిపోయారు. తాజా జాబితాతో మూడవసారి తంబళ్లపల్లె అసెంబ్లీ బరిలో కాంగ్రెస్ అభ్యర్థిగా తలపడ బోతున్నారు.

పీలేరు అభ్యర్థిగా సోమశేఖర్ రెడ్డి

కలికిరి, ఏప్రిల్ 2: పీలేరు అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బి.సోమశేఖర్ రెడ్డిని ఆ పార్టీ ఖరారు చేసింది. ఈ మేరకు 114 మంది అభ్యర్థుల పేర్లతో కూడిన తొలి జాబితాను ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఇన్‌చార్జీ కేసీ. వేణుగోపాల్ మంగళవారం అధికారికంగా ప్రకటించారు. పీసీసీ నేత షర్మిళా రెడ్డి దీన్ని విడుదల చేశారు. ఈ జాబితాలో కలికిరి పట్టణానికి చెందిన సోమశేఖర్ రెడ్డికి టికెట్టు దక్కింది. సాధారణ రైతు కుటుంబంలో పుట్టిన సోమశేఖర్ రెడ్డి (43) బీఏ ఎల్‌ఎల్‌బి చదివి ప్రస్తుతం న్యాయవాద వృత్తిలో వున్నారు. గత 20 ఏళ్ళుగా ఆయన కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా ఎదిగారు.

ఎన్నికల్లో ఆదరించి .. గెలిపించండి

మదనపల్లె అర్బన్, ఏప్రిల్ 2: ఎన్నికల్లో మదనపల్లెలో కూటమి అభ్యర్థిగా తనను ఆదరించి గెలిపించాలని ఉమ్మడి అభ్యర్థి షాజహాన్‌బాషా ప్రజలను కోరారు. మంగళవారం స్థానిక సొసైటీ కాలనీలోని బీజేపీ జాతీయ నాయకుడు చల్లపల్లె నరసింహారెడ్డిని ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. సార్వత్రిక ఎన్నికల్లో ప్రతిష్ఠాత్మకం గా తీసుకుని తనను గెలిపించాలని కోరారు. కార్యక్ర మంలో విజయభారతి సేతు ఉన్నారు.

గర్భిణుల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

కలకడ, ఏప్రిల్ 2:గర్భిణుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని వైద్యాధికారి డాక్టర్ జవహర్‌బాబు సిబ్బందికి సూచించారు. మంగళవారం ఆశాడే సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భవతులకు మూడవ నెల నుంచి ప్రసవం వరకు వైద్య పరీక్షలను సకాలంలో చేయించాలన్నారు. అలాగే వేసవిలో ప్రజలు వడదెబ్బ భారీన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలపాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది జయరామయ్య, సుబ్బరత్న, వెంకటేశ్వరరావు, రెడ్డెమ్మలు పాల్గొన్నారు.

మాజీ సీఎం కిరణ్‌ను కలసిన టీడీపీ నేతలు


మాజీ సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డితో టీడీపీ నేత బాబురెడ్డి, తదితరులు

మదనపల్లె, ఏప్రిల్ 2: మాజీ సీఎం, రాజంపేట కూటమి ఉమ్మడి ఎంపీ అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డిని స్థానిక టీడీపీ నేతలు కలిశారు. మదనపల్లె మండలం గంగన్నగారిపల్లెకు చెందిన టీడీపీ నేత గంగారపు బాబురెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు మంగళవారం కలికిరికి వెళ్లి కిరణ్‌కుమార్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థిగా బరిలోకి దిగుతున్న మిమ్మల్ని..తామంతా కలసికట్టుగా గెలిపించుకుంటామని ఆయనకు హామీ ఇచ్చారు. మదనపల్లె టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.షాజహాన్‌బాషాతో కలసి..మీ విజయానికి ఇంటింటా ప్రచారం చేయడానికి తామంతా సిద్ధంగా ఉన్నట్లు బాబురెడ్డి పేర్కొన్నారు. పుష్పగుచ్ఛం అందజేసి దుశ్శాలువతో సన్మానించారు. ఇందులో టీడీపీ నాయకులు నాదెళ్ల వైట్ అండ్ వైట్ రామన్న, నారాయణస్వామి, రమేష్, దేవుడు రమేష్, గ్రామకమిటీ అధ్యక్షుడు నటశేఖర్ పాల్గొన్నారు.

నేడు టీడీపీ, జనసేన, బీజేపీల సమావేశం


సమావేశంపై బీజేపీ నాయకులతో చర్చిస్తున్న ఉమ్మడి కూటమి అభ్యర్థి షాజహాన్‌బాషా

మదనపల్లె టౌన్, ఏప్రిల్ 2: రాజంపేట పార్లమెంట్ బీజేపీ, టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి బుధవారం మదనపల్లెలో నిర్వహించే సమావేశంలో పాల్గొంటారని టీడీపీ, బీజేపీ, జనసేన మదనపల్లె అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి షాజహాన్‌బాషా తెలిపారు. మంగళవారం స్థానిక ఆర్యవైశ్య కళ్యాణమండపంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యల్లంపల్లె ప్రశాంత్, జనసేన నేత శ్రీరామ రామాంజనేయులుతో కలసి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిరణ్‌కుమార్‌రెడ్డి ఉమ్మడి కూటమి ఎంపీ అభ్యర్థిగా మదనపల్లెకు వస్తున్నారని, ఈ సమావేశానికి జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు అందరు పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం బీజేపీ సీనియర్ నాయకుడు చల్లపల్లె నరసింహారెడ్డి ఇంటికి వెళ్లి ఆయనను ఈ సమావేశానికి అహ్వానించారు. విజయభారతి హైస్కూల్ ప్రిన్సిపాల్, బీజేపీ నేత ఎన్. సేతును మర్యాదపూర్వకంగా కలసి సమావేశానికి అహ్వానించారు. అనంతరం చిప్పిలి సమ్మర్‌స్టోరేజి ట్యాంకును పరిశీలించిన షాజహాన్‌బాషా మాట్లాడుతూ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కృష్ణా జలాలను చిప్పిలి ఎస్‌ఎస్ ట్యాంకుకు మళ్లించకుండా పుంగనూరుకు తీసుకెళ్లారన్నారు. కుప్పంలో సినిమా సెట్టింగ్ వేసి సీఎంచ జగన్ చేత హంద్రీ-నీవా నీటిని పంపిణీ చేశామని డ్రామాలు ఆడారన్నారు. కార్యక్రమంలో విద్యాసాగర్, ఎస్‌ఏ మస్తాన్, శివన్న, నాగూర్‌వలి పాల్గొన్నారు.

టీడీపీలోకి భారీగా వలసలు


కిశోర్‌కుమార్ సమక్షంలో టీడీపీలో చేరిన అద్దవారిపల్లె గ్రామస్థులు

కలికిరి, ఏప్రిల్ 2: మండలంలోని అద్దవారిపల్లె పంచాయతీ నుంచి భారీ సంఖ్యలో టీడీపీలో చేరారు. సోమవారం రాత్రి నగరిపల్లెలో ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్‌కుమార్ రెడ్డి సమక్షంలో పసుపు కండువాలు కప్పుకున్నారు. గ్రామాభివృద్ధి కోసం వారంతా పార్టీలో చేరడాన్ని ఆయన అభినందించారు. టీడీపీలో చేరిన వారిలో రామచంద్ర, రామానుజులు, వెంకట్రమణ, అల్లాబక్ష, బుజ్జన్న, నాగార్జున, దేవేంద్ర, రవి, జనార్ధన, బుజ్జి రెడ్డి, సయ్యద్ బాషా సుక్కి, సుబ్బారావు, చంద్ర, నాగరాజ, చిన్నరెడ్డెప్ప, వెంకటేశ్వర, లక్ష్మి రెడ్డి, టి.చిన్నరెడ్డెప్ప రెడ్డి, మస్తాన్‌వలీ, మునికృష్ణ, బాబ్జి, సురేష్ కృష్ణ, మధు, ఎస్.వెంకట్రమణ, గంగాధర్, బాబా ఫక్రుద్దీన్, వెంకట్రమణారెడ్డి, సి.చిన్నరెడ్డెప్ప రెడ్డి, వి.కృష్ణ, కె.వెంకట్రమణ, ఈశ్వర, చిన్నప్ప తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వెంకటేశ్వర రెడ్డి, గుండ్లూరు సర్పంచు సైఫుల్లా, మాజీ సర్పంచు భాస్కర్ రెడ్డి, మండల టీడీపీ అధ్యక్షుడు నిజాముద్దీన్, షబ్బీర్, ఖాజా హుస్సేన్, మున్వర్ పాల్గొన్నారు.

బీసీల సంక్షేమం, అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

తంబళ్లపల్లి కూటమి అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డి


జయహో బీసీ సదస్సులో మాట్లాడుతున్న తంబళ్లపల్లి ఉమ్మడి అభ్యర్థి జయచంద్రారెడ్డి

పెద్దమండ్యం, ఏప్రిల్ 2: బీసీల సంక్షేమం, అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని తంబళ్లపల్లి టీడీపీ జనసేన బీజేపీ కూటమి ఉమ్మడి అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డి పేర్కొన్నారు. పెద్దమండ్యంలో మంగళవారం తంబళ్లపల్లి నియోజకవర్గ టీడీపీ, జనసేన బీజేపీ ఆధ్వర్యంలో జయహో బీసీ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఉమ్మడి అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డి మాట్లాడుతూ టీడీపీ అధికారంలో రాగానే బీసీల కోసం చట్టం తెస్తామని తెలి పారు. టీడీపీ అధికారంలోకి రాగానే రూ. 4వేల పింఛన్ అందిస్తామన్నారు. ఎన్నికల్లో తనను ఆదరించి గెలిపిస్తే ప్రజలకు అండగా ఉంటూ తంబళ్లపల్లి అభివృద్ధి చేస్తాన్నన్నారు. తంబళ్లపల్లి నియోజకవర్గం టీడీపీ జనసేన బీజేపీ ఉమ్మడి దాసరిపల్లి జయ చంద్రారెడ్డిని, రాజంపేట పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి మాజీ సీఎం నల్లారి కిరణ్‌కుమా ర్‌రెడ్డి గెలిపించాలని రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్‌ఎం పర్వీన్‌తాజ్ కోరారు. పెద్దమండ్యంలో ఉమ్మడి అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డికు ఘన స్వాగతం లభించింది. మాజీ ఎంపీపీ రజనీదత్త్ ఆధ్వర్యంలో పలువురు యువకులు టీడీపీలో చేరారు. రాష్ట్ర టీడీపీ అధికార ప్రతినిధి పత్తికొండ త్యాగరాజ్, టీడీపీ బీసీ సెల్ అధ్యక్షుడు సురేం ద్రయాదవ్, మండల టీడీపీ మాజీ అధ్యక్షుడు సిద్ధవరం ప్రసాద్, ఉపాధ్యక్షుడు బి. నాగేశ్వరరెడ్డి, మాజీ ఎంపీపీ రజనీదత్త్, బంద్రేవు మాజీ సర్పంచ్ వేమయ్య, గంగాధర, మహేశ్వర, ప్రభాకరరెడ్డి, రామకృష్ణారెడ్డి, జయరాం, హసీంసాబ్, రామాంజులునాయుడు, శేషాద్రి, సాంబ, రెడ్డిపీర్, మోహనా, అమరనాథ, దత్తాత్రేయరెడ్డి, చలపతి తంబ ళ్లపల్లి నియోజకవర్గం జనసేన ఇన్‌చార్జ్ సాయినాథ, మండల అధ్యక్షుడు శంరక, అస్రఫ్, పెద్దరెడ్డప్ప, టీడీపీ, జనసేన బీజేపీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇళ్ల వద్దకే వెళ్లి పింఛన్లు పంపిణీ చేయాలి

- టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి షాజహాన్‌బాషా


ఏవో రెడ్డెమ్మకు వినతి పత్రం ఇస్తున్న ఉమ్మడి అభ్యర్థి షాజహాన్‌బాషా

మదనపల్లె టౌన్, ఏప్రిల్ 2: వృద్ధులకు, దివ్యాంగులకు ప్రభుత్వం అందించే సామాజిక పింఛన్లను వారి ఇళ్ల వద్దకే వెళ్లి పంపిణీ చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి షాజహాన్‌బాషా కోరారు. ఆమేరకు మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం, మున్సిపల్ కార్యాలయంలో అధికారులను కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే 35వేల కోట్లను వైసీపీ కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించి ఖజానా ఖాళీ చేసిందన్నారు. ఇప్పుడు సామాజిక పింఛన్ల పంపిణీకి డబ్బులు లేక ఖజానా ఖాళీ అయ్యిందని దీన్ని తప్పించుకునేందుకు టీడీపీపై నిందమోపుతోందన్నారు. వలంటీర్లను తప్పించి పంచాయతీ కార్యదర్శులు, గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందితో లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పింఛన్లు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని ఏవో రెడ్డెమ్మకు వినతి పత్రం అందజేశారు.


ఎంపీడీవోకు వినతి పత్రం అందిస్తున్న టీడీపీ నాయకులు

నిమ్మనపల్లిలో: సామాజిక పింఛన్లను సచివాలయ ఉద్యోగుల ద్వారా పంపిణీ చేయాలని మాజీ టీడీపీ మండల అధ్యక్షుడు రాజన్న కోరారు. ఆమేరకు మంగళవారం ఎంపీడీవో శాలెట్‌కు వినతి పత్రం అందజేశారు.. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ కేవలం వైసీపీ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు పింఛన్లు ఇవ్వకుండా చంద్రబాబు నాయుడుపై నెడుతున్నారని ఆరోపించారు. ఎన్నికల కమిషన్ వలంటీర్ల ద్వారా పింఛన్లు ఇవ్వరాదని ఆదేశాలు జారీ చేస్తే అందుకు కారణం టీడీపీనే అని అవాస్తవాలు ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీపతి, రమణ, రెడ్డెప్ప, ఖాదర్ పాల్గొన్నారు.


ఎంపీడీవో క్రిష్ణమూర్తికి వినతి పత్రం అందజేస్తున్న టీడీపీ నాయకులు

తంబళ్లపల్లెలో: సచివాలయ ఉద్యోగులు, ఇతర ప్రభుత్వ సిబ్బంది ద్వారా ఇంటింటికి వెళ్లి వృద్ధులు, దివ్యాంగులకు పింఛన్లు పంపిణీ చేసేలా చర్యలు చేపట్టాలని తంబళ్లపల్లె టీడీపీ నాయకులు ఎంపీడీవోను కోరారు. ఈ మేరకు మంగళవారం టీడీపీ నాయకులు, కార్యకర్తలు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో క్రిష్ణమూర్తికి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ..ఎన్నికల కోడ్ నేపథ్యంలో వలంటీర్ల ద్వారా ఫించన్ల పంపిణీని నిలిపివేస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలిచ్చినందున సచివాలయ ఉద్యోగులు లబ్దిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పింఛను అందించేలా చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, సోముశేఖర్, మాజీ జడ్పీటీసీ సభ్యుడు రామచంద్ర, తెలుగు యువత నరసింహులు, శంకర్‌రెడ్డి, క్రిష్ణారెడ్డి ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు వెంకటప్ప, వేటా మల్లికార్జున, పెద్దన్న, అల్లావుద్దీన్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.


ఎంపీడీవోకు వినతి పత్రం అందజేస్తున్న టీడీపీ నాయకులు

గుర్రంకొండలో: పింఛన్ లబ్ధిదారులకు సచివాలయ సిబ్బంది ద్వారా పింఛన్లు అందజేయాలని టీడీపీ నాయకులు కోరారు. ఆ మేరకు మంగళవారం ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున్న వలంటీర్లు వద్ద ఉన్న సెల్‌ఫోన్‌లు, సిమ్‌కార్డులను స్వాధీనం చేసుకొని సచివాలయ సిబ్బంది ద్వారా పింఛన్లు అందజేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు జగదీష్‌కుమార్, నౌషాద్ అహ్మద్, మేకల చలపతి, ఏజాజ్ అహ్మద్, చలమారెడ్డి, మురళీ, తారక, సుబ్బరాజు, రంజిత్, సుంకర శేఖర్, నాగరాజు, జయంత్ తదితరులు పాల్గొన్నారు.


ఎంపీడివోకు వినతి పత్రాన్ని అందిస్తున్న టీడీపీ నాయకులు

పెద్దతిప్పసముద్రంలో: పెన్షన్ లబ్ధిదారులకు ఇంటివద్దకే వెళ్లి పెన్షన్ అందించేలా చర్యలు తీసుకోవాలని టీడీపీ నాయకులు కోరారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి బ్రహ్మానందరెడ్డికి టీడీపీ నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృద్ధులు, దివ్యాంగులు, ఇతర పెన్షన్‌దారులకు ఇంటి వద్దకే పెన్షన్ అందించేలా తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున వలంటీర్ల ద్వారా పెన్షన్ ఇవ్వకూడదని, ఎన్నికల కమిషనర్ ఆదేశాలు జారీ చేయడం వలన పెన్షన్‌దారులు సచివాలయం వద్దకు వచ్చి పెన్షన్ తీసుకోవాలని ప్రభుత్వం చెపుతుండడంతో పెన్షన్‌దారులకు ఇబ్బందికరంగా మారిందన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు ఆనందరెడ్డి, టీడీపీ నాయకులు కట్టా సురేంద్ర నాయుడు, పట్టా చంద్రమోహన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ చిన్నా, గ్రామకమిటీ అధ్యక్షుడు కత్తి ఆదినారాయణ, చిన్నా, రమణ తదితరులు పాల్గొన్నారు.


వినతి పత్రం అందజేస్తున్న టీడీపీ మండల అధ్యక్షుడు పాలగిరి సిద్ధా

ములకలచెరువులో: సచివాలయ ఉ ద్యోగులు ఇళ్ల వద్దకే వెళ్లి పింఛను అంద జేయాలని టీడీపీ మండల అధ్యక్షుడు పాలగిరి సిద్ధా కోరారు. తంబళ్లపల్లె నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఉమ్మడి అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం ఎంపీడీవో కార్యాలయ అధికారులకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిద్ధా మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ద్వారా అవ్వాతాతలకు, లబ్ధిదారులకు నేరుగా ఇంటి వద్దకే వెళ్లి పింఛను పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా సాధికార సమితి కన్వీనర్ కేశవులు, నాయకులు తంబాళ్ళ శివన్న, భరత్‌రెడ్డి, బషీర్, చంద్రశేఖర్, శివన్న, సుబహాన్, రంగప్పనాయుడు, సోము, గాండ్ల రెడ్డెప్ప, కుళాయప్ప, రవి, ఆదెప్ప, ప్రతాప్, చలపతి, విజయ్ కుమార్, చాంద్‌బాషా, శివ, బావాజీ, మునిస్వామి, నాగేంద్ర, ఉమాశంకర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి సామాజిక పింఛన్ల పంపిణీ

నిమ్మనపల్లి, ఏప్రిల్ 2: మండలంలోని సామాజిక పింఛన్లను బుధవారం నుంచి వారి సచివాలయ వద్ద పంపిణీ చేయన్నుట్లు ఎంపీడీవో శాలెట్ తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ మండలంలో మొత్తం 5153మంది పెన్షన్ లబ్ధిదారులకు గాను రూ.1.56లక్షల పింఛన్ పంపిణీ చేయాల్సిఉందన్నారు. ఎన్నికల నేపథ్యంలో వలంటీర్ల ను ఎన్నికల సంఘం పక్కన పెట్టడంతో ఈ సారి సచివాలయ సిబ్బంది ద్వారా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. లబ్ధిదారులు అందరూ వారి సచివాయం వద్దకు చేరుకొని పింఛన్లు తీసుకోవాలన్నారు. ఈ నెల 6వతేదీ వరకు పింఛన్లను ఇవ్వనున్నట్లు తెలిపారు.